విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 23 ఆగస్టు 2024 8 పేజీలు

నీరు ఇవ్వండి మహాప్రభో?

- సాగునీటి కోసం రైతాంగం గగ్గోలు
- ఎండిపోతున్న పంటపొలాలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- రైతుల ఆగ్రహం

సాగునీటి కోసం రైతన్న అల్లాడుతున్నాడు.. పెట్టుబడులు పెట్టి.. ఆరుగాలం కష్టపడి పంటవేస్తే చేతికొచ్చేది నమ్మకం లేకుండా పోయింది... ప్రాజెక్టు నిండా నీరు ఉన్నా సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి... పాలకులు, అధికారులు సమస్యలను గుర్తించి వెంటనే కాలువల ద్వారా నీటిని పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని నియోజకవర్గంలో రైతాంగం పాలకులను కోరుతున్నారు.

విశాలాంధ్ర-కృత్తివెన్ను : పెడన నియోజవర్గంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. సాగునీరు లేక వరిపోలాలు ఎండిపోతున్నాయి. కాలువ శివారు భూములే కాకుండా ప్రధాన పంటకాలకు పరిసర ప్రాంత గ్రామాలలో భూములు కూడా సాగునీరు అందకపోవడంతో పొలాలు బీడివారి నేల నెరలు తీస్తున్నాయి. పెడన గ్రామీణ ప్రాంతాలతో పాటు, ప్రధాన పంట కాలమును ఆనుకుని ఉన్న అత్తమూరు, ముంజులూరు, కంచడం, భాసినపాడు లాంటి గ్రామాలకు కూడా సాగునీరు అందక పొలాలు నెరలు వాడుతున్నాయి. తక్షణం సాగునీరు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు పాలకులకు మొరపెట్టుకుంటున్నారు. మరోవైపు గత 20 రోజులుగా వానదేవుడు మొఖం చాటేయడంతో పరిస్థితి మరింత

మిగతా 2 లో ...

11 నుంచి ఇసుక ఆన్‌లైన్

గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని మరింత సులభతరం చేసే ప్రక్రియలో భాగంగా సెప్టెంబర్ 11వ తేది నుంచి ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. అందువలన ఇసుక స్టాక్ యార్డుల వద్ద బుకింగ్ చేయడం జరుగదన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో ఉచిత ఇసుక విధానంపై వాహన యజమానులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్‌తో కలసి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి ఉన్న వాహనాలకే స్టాక్ యార్డులలో ప్రవేశం కల్పించేందుకు సంబంధించి తుళ్ళూరు, తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయాల్లో, గుంటూరు ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అనుమతులు జారీ చేయడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాలకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం

మిగతా 2 లో ...

డీఎస్పీ నాగేశ్వరరావు సమర్ధవంతమైన అధికారి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట డీఎస్పీగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కె.నాగేశ్వరరావును

మిగతా 2 లో ...

ప్రాజెక్టుల భూ సేకరణ వేగవంతం

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లా పరిధిలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సృజన.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాతో కలిసి జాతీయ రహదారులు, రైల్వేలకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఎన్‌హెచ్-165 జీ- గ్రీన్ ఫీల్డ్ అలైన్‌మెంట్, ఎన్‌హెచ్ఏఐ-216హెచ్ (పెడన-విసన్నపేట), ఎన్‌హెచ్-16 (బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్డు), ఎన్‌హెచ్-65 (నందిగామ-కంచికచర్ల బైపాస్), ఎన్‌హెచ్-221 (విజయవాడ-భద్రాచలం), ఎన్‌హెచ్-65 (విజయవాడ-హైదరాబాద్ సెక్షన్)లకు

మిగతా 2 లో ...

నీరు నిల్వ లేకుండా చూడండి

డిఎంహెచ్ఓ విజయలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మలేరియా, డెంగ్యూ వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు మంచి నీళ్లలో మాత్రమే అభివృద్ధి చెందుతాయని, ఈ నేపథ్యంలో తమ ఇళ్లలోని ఫ్లవర్ వాజులు, ఎయిర్ కూలర్లు, ఫ్రిజ్జులు, మంచినీళ్ల కుండీలలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని

మిగతా 2 లో ...

ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విశాఖపట్నంలో సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో జరుగనున్న ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళ నాలను జయప్రదం చేయాలని

మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

సాగునీరు ఇవ్వండి మహాప్రభో...!

దయనీయంగా తయారైంది. సాధారణంగా ఈ రోజులలో కాలువ నీళ్లతో పాటు ఆడపా దడపా కురిసే వర్షాలు తో సాగు సేద్యం గట్టెక్కేస్తుంది. అయితే ఈ సంవత్సరం పరిస్థితి అందుకు భిన్నంగా వానలు లేక ఎండలు వేసవి కాలాన్ని తలపిస్తుండడంతో రైతులు పూర్తిస్థాయిలో కాలువ నీరు మీదే ఆధారపడ్డారు. ఈ పరిస్థితిలో కాలువలకు పూర్తిస్థాయిలో నీరు అందకపోవడంతో రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. మరోవైపు గత ప్రభుత్వంలో కాలువ నిర్వహణ అధ్వానంగా ఉండడం కూడా ఇప్పటి ఈ పరిస్థితికి కారణంగా కనిపిస్తుంది. గత ప్రభుత్వం సాగును నిర్లక్ష్యం చేయడంతో ఇప్పుడు రైతులకు ఈ దుస్థితి వచ్చిందని రాజకీయ విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ప్రస్తుతం ఖరీఫ్ సాగుకు సిద్ధమైన రైతులను తక్షణం ఆదుకోవలసిన అవసరం ఉంది. పాలకులు, అధికారులు సమస్యలను గుర్తించి వెంటనే కాలువల ద్వారా నీటిని పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని నియోజకవర్గంలో రైతాంగం పాలకులను కోరుతున్నారు. కాలువలలో అక్కడక్కడ ఉన్న మేటలను, చెత్తా చెదారాన్ని యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మతులు చేయించవలసిన అవసరం ఉంది. ఒకటి రెండు రోజుల్లోనే పూర్తిస్థాయిలో నీటి సరఫరా చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం పాలకులపైన, అధికారుల పైన ఉంది.

11 నుంచి ఇసుక ఆన్‌లైన్

వాహన యజమానుల వివరాలు, డ్రైవర్ వివరాలు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్నెస్ సర్టిఫికేట్‌తో పాటు జీపీఎస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రిజిస్ట్రేషన్ వాహనాలకు పర్మిట్ ఇవ్వడం జరుగుతుందని, అందువల్ల టైమ్ స్లాట్ ప్రకారం సులభంగా లోడింగ్ జరుగుతుందన్నారు. ఇందువల్ల వాహనాల క్యూలు నిర్మూలించబడి గంటల తరబడి, రోజుల తరబడి వాహనాలు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండదన్నారు. రిజిస్ట్రేషన్ లేని వాహనాలు స్టాక్ యార్డుకు తీసుకువచ్చే పరిస్థితి ఉండదన్నారు. ఇసుక రవాణా చేసే వాహనాలను టార్పాలిన్‌తో తప్పనిసరిగా కప్పి ఉంచాలన్నారు. ఇసుకను బుక్ చేసేటప్పుడు కస్టమర్ వివరాలు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, డెలివరీ లోకేషన్ తప్పనిసరిగా అందించాలన్నారు. వాహనదారుల నుంచి ఒక అండర్ టేకింగ్ కూడా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇసుక రవాణా వాహనదారులు ప్రభుత్వ సూచనలను పాటించి జిల్లా యంత్రాంగానికి, పోలీసు యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కోరారు. ఈ సమావేశంలో మోటర్ వెహికలే ఇన్‌స్పెక్టర్ గోపాల్, వివిధ రకాల ఇసుక రవాణా వాహన యజమానులు పాల్గొన్నారు.

డీఎస్పీ నాగేశ్వరరావు సమర్థవంతమైన అధికారి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి కాసా రాంబాబులు కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ డీఎస్పీ నాగేశ్వరరావు సమర్థవంతమైన అధికారి అని అన్నారు. నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికల అనంతరం జరుగుతున్న ఫ్యాక్షన్ గొడవలను, ఘర్షణలను అణిచివేయాలని సూచించారు.

ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు జయప్రదం చేయండి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీ(ముఠా) వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ మూడో తేదీన విశాఖపట్నంలో జరిగే కార్మిక ప్రదర్శన, సభను జయప్రదం చేయాలని కోరుతూ గుంటూరు జిల్లా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీ(ముఠా) వర్కర్స్ యూనియన్, తెనాలి ఎంఎల్ఎస్ పాయింట్ ముఠా ఆధ్వర్యంలో గుంటూరు మల్లయ్య లింగంభవన్‌లో జాతీయ సమితి సమ్మేళనాల వాల్ పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రావుల అంజిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లో పనిచేయుచున్న ముఠా కార్మికుల కూలి రేట్ల అగ్రిమెంటు కాలపరిమితి ముగిసి ఎనిమిది నెలలు పూర్తయిన ప్పటికీ కూలీ రేట్ల పెంపుదల విషయంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని వెంటనే కూలీ రేట్ల పెంపుదల అగ్రిమెంటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహించడానికి కార్మికులంతా సిద్ధమవుతున్నారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పోతురాజు, నాగేశ్వరరావు, శీను, కోటేశ్వరరావు, రామారావు, శంకర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నీరు నిల్వ లేకుండా చూడండి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ)డాక్టర్ కె.విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం 'సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ' వ్యాధులు సంక్రమించకుండా ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని అన్నారు. ఈ విధంగా చేయడం వలన దోమలు అభివృద్ధి చెందకుండా నిరోధించవచ్చని, దోమల కుట్టకుండా ఉండేందుకు దోమ తెరలు తప్పకుండా వాడాలని డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ అన్నారు.

మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం చేయూత

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మత్స్యకారులకు చేపల వేటే జీవనాధారం. చేపల వేటకు వెళ్లి ప్రమాద వశాత్తు ఇంటి పెద్దను కోల్పోయిన ఎనిమిది కుటుంబాలకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకుందని సంతోషాన్ని వ్యక్త పరిచారు. గత రెండేళ్లుగా కుటుంబపోషణ భారమై దుర్భరజీవితం గడిపామని కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ ఆగస్టు నెలలో ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసి ఆదుకుందని అన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని తీరప్రాంతం గిలకలదిండికి చెందిన బలగం లక్ష్మీనారాయణ 2022 జూలై 23వ తేదీన చేపల వేటకు వెళ్లి వలల్లో చిక్కుకుని మరణించాడు. భార్య ఈశ్వరమ్మ తన ముగ్గురు పిల్లలతో ఎలా జీవించాలని ఆందోళన పడ్డానని అన్నారు. గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వ సాయం కోసం అనేక మంది అధికారుల వద్దకు వెళ్లామని, ఎలాంటి సాయం అందలేదని వాపోయారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు జిల్లా మత్స్య శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా ఈ ఆగస్టు నెల 7వ తేదీన భార్య బలగం ఈశ్వరమ్మ బ్యాంకు ఖాతాకు ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని జమ చేసిన రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు మా కుటుంబానికి ఎంతో ఉపయోగపడతాయ న్నారు. నాలి గ్రామానికి చెందిన లక్ష్మీ నాగేశ్వరమ్మ భర్త నాగేంద్రం చేపలవేటకు వెళ్లి అనుకోకుండా 2023 సెప్టెంబర్ 29వ తేదీన ప్రమాదంలో మరణించాడని తమకు నలుగురు పిల్లలని, ఆర్థికఇబ్బందులతో మేము ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నామని ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకున్నందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. నాగాయలంక మండలం సొర్లగొంది గ్రామానిక చెందిన శ్యామ్ సుందరరాజు చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించగా ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నామని నష్ట పరిహారం గా 5 లక్షల రూపాయలు తమ ఖాతాలో జమచేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. అలాగే అదేగ్రామానికి చెందిన కోలాటి నాగముని చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు పడవలో నుండి కాలుజారి నీటిలో పడిపోయి మరణించాడని, కుటుంబం నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం వారు 5 లక్షల రూపాలయను ఇచ్చి ఆదుకున్నందుకు వందనాలు తెలుపుతున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తమ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నందుకు సంతోషంగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు.

ప్రాజెక్టుల భూ సేకరణ వేగవంతం

సంబంధించిన భూ సేకరణ ప్రక్రియపై చర్చించారు. భూ సేకరణ విస్తీర్ణం, అవార్డు పాస్ వివరాలతో పాటు ప్రస్తుతం ప్రక్రియ ఏ దశలో ఉందనే వివరాలను పరిశీలించారు. ప్రక్రియ ఎంతమేర పూర్తయింది? మిగిలిన ప్రక్రియను పూర్తిచేసేందుకు ఏవైనా సమస్యలున్నాయా? వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై ఆయా ప్రాంతాల ఆర్డీవోలు, తహసీల్దార్లతో చర్చించారు. సమావేశంలో ఆర్డీవోలు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్రరావు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, ఎన్‌హెచ్ఏఐ, రైల్వే అధికారులు, సంబంధిత తహసీల్దార్లు తదితరులు హాజరయ్యారు. మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఏకైక మార్గమని తల్లిపై ఉన్న ప్రేమ గౌరవానికి స్ఫూర్తిగా ఏక్ పెడ్ మా కే నామ్ నినాదంతో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించడం ద్వారా కాలుష్య రహిత భవిష్యత్తుకు దోహదపడినవారమవుతామని జిల్లా కలక్టర్ డా.జి. సృజన అన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో రామకృష్ణ నాయక్, గ్రామ సర్పంచ్ బి. కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్లాంట్ మేనేజర్ కె. ఉషా, ఏపీవో ఎం. ప్రమీల, విద్యార్థులు పాల్గొన్నారు.

చోరీ కేసులో పోలీసుల చేతివాటం

- ఏఆర్ ఎస్ఐ, మరో నలుగురు పోలీసులు సస్పెన్షన్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): చోరీ కేసులో పోలీసులు చేతివాటం చూపారు. ఏఆర్ ఎస్ఐ, మరో నలుగురు పోలీసులను సస్పెన్షన్ చేస్తూ ఎన్టీఆర్ జిల్లా సీపీ ఎస్వీ. రాజశేఖరబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఏఆర్ ఎస్.ఐ.భావురశెట్టి రుద్రరాజు, ఏఆర్.హెడ్ కానిస్టేబుల్ కొలుసు నాగబాబు, ఏఆర్.పీసీ ముతకన అరుణ్ కుమార్, నందిగామ పోలీస్ కానిస్టేబుల్స్ ముచ్చు శివరామ కృష్ణ ప్రసాద్, జంగాల సృజనా కుమార్ ఈ ఘటనలో సస్పెండ్ అయ్యారు. వివరాల్లోకి వెళ్తితే మైలవరం గ్రామానికి చెందిన ఖయ్యూమ్ లారీ డ్రైవర్. సోమవారం గ్రామానికి చెందిన లారీ క్లీనర్ పల్లెపోగు కోటేశ్వరరావుతో కలిసి బిలాస్పూర్‌లో మిర్చి లోడ్ దిగుమతి చేసి. వచ్చిన డబ్బులు రూ.25లక్షలు మధిరలోని మిర్చి రైతులకు ఇవ్వడానికి వస్తున్న సమయంలో లారీలో పెట్టిన డబ్బులు మాయమైయ్యాయి. దీంతో లారీ డ్రైవర్ నందిగామ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేసిన పోలీసులు క్లీనర్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి రూ.18.52లక్షలు స్వాధీనం చేసుకున్నారు. జొన్నలగడ్డ చెక్ పోస్టు వద్ద పోలీస్ సిబ్బంది నిందితుడిని వద్ద నుంచి రూ.6లక్షలు తీసుకున్నట్లు నిర్ధారించారు. ఈ ఘటనలో నిందితుడిని వద్ద నుంచి డబ్బులు తీసుకున్న ఐదుగురి పోలీసులను సస్పెండ్ చేసి కేసుల్లో ముద్దాయిలుగా చేర్చారు.

మహిళల ఆత్మరక్షణకు ఉచిత కరాటే శిక్షణ

విశాలాంధ్ర-విజయవాడ: మహిళల ఆత్మ రక్షణ కోసం ఉచితంగా కరాటేపై అవగాహన, శిక్షణ ఇస్తున్నట్లు జపాన్ కరాటే అసోసియేషన్ ఏపీ చీఫ్ కోచ్ సెన్సయ్ కొడాలి రవిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన దాడిని ఖండించారు. అరాచక శక్తుల నుంచి ఎదురైయ్యే దాడులను అడ్డుకోవటానికి కరాటే ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయ విద్యార్థులు వసతి గృహాల్లోని విద్యార్థినులకు, వివిధ శాఖలో పని చేసే మహిళలకు వారి వద్దకే వెళ్లి శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 2012లో నిర్భయ ఘటన జరిగిన నాటి నుంచి అనేక ప్రజా సంఘాల తరుపున ఇప్పటి వరకు రెండు లక్షలపై మహిళలకు శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. వివరాలకు 9440086675 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కొత్త ఇసుక విధానం : జేసీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కొత్త ఇసుక విధానాన్ని అమలు చేయనున్నదని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ గీతాంజలి శర్మ గురువారం కలెక్టరేట్‌లో మీకోసం హాల్లో మీడియా సమావేశం లో నిర్వహించారు. ఇసుక బుకింగ్ లో సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో పర్యావరణ మార్గదర్శకాలు, ఎన్జీటీఆదేశాల ప్రకారం ఇసుక రీచ్‌లు పనిచే యడం లేదని, ఇసుక స్టాక్ లేదని అన్నారు. కృష్ణాజిల్లా వాసులకు సమీపంలో ఎన్టీఆర్ జిల్లా పరిధిలో నాలుగు ఇసుక స్టాక్ పాయింట్లు వద్ద ఇసుక బుకింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, ఈ కేంద్రాల వద్ద నుండి జిల్లా వాసులు ఇసుక పొందవచ్చన్నారు. కలెక్టరేట్‌లో గురువారం నుండి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ గంగాధరరావు మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం పటిష్ట అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు, అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా జరిపినా, నిల్వ ఉంచినా చట్టపరమైన చర్యలు తీసుకోను న్నట్లు వెల్లడించారు. వివిధ శాఖల అధికారులు, మీడియా సహకారంతో ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గనుల శాఖ అధికారి కొండారెడ్డి పాల్గొన్నారు.

పాతపాడు సుబ్బన్న చెరువులో బోటు బోల్తా: ఇద్దరు యువకులు గల్లంతు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : విజయవాడ రూరల్ మండలం పాతపాడులోని సుబ్బన్న చెరువులో చేపల వేటకు వెళ్లే పడవ బోల్తా పడి ఇద్దరు యువకులు గల్లంతైన ఘటన గురువారం జరిగింది. గల్లంతైన వారిని రాజరాజేశ్వరి పేటకు చెందిన పిల్లి శివరాజు (23), రాణిగారి తోటకు చెందిన రవికుమార్ (21)గా గుర్తించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుబ్బన్న చెరువు వాచ్‌మెన్ సహా ఆరుగురు మద్యం సేవించి చెరువులో బోటు షికారుకు వెళ్లారు. దురదృష్టవశాత్తు, పడవ బోల్తా పడింతో మొత్తం ఆరుగురు వ్యక్తులు చెరువులో పడిపోయారు. వారిలో పెరుగు రమేష్, నరేష్, ఫణి, షేక్ లాల్ పాషా సురక్షితంగా ఒడ్డుకు చేరుకోగా, పిల్లి శివరాజు, రవికుమార్ గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న నున్న రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ సంఘటనా స్థలానికి చేరుకుని గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

పాతపాడు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుబ్బన్న చెరువును ఇటీవల చేపలు పట్టుకునేందుకు వేలం వేసినట్లు ఇన్ స్పెక్టర్ మోహన్ వివరించారు. చెరువును పర్యవేక్షించడానికి, చేపలకు ఆహారం వేయటానికి వేలం నిర్వాహకుడు షేక్ లాల్ పాషాను వాచ్‌మెన్‌గా నియమించాడు.కాగా, విజయవాడ నగరానికి చెందిన ఐదుగురు వ్యక్తులు మద్యం తాగేందుకు చెరువు వద్దకు వెళ్లి వాచ్‌మెన్‌తో స్నేహం చేశారని ఇన్‌స్పెక్టర్ మోహన్ తెలిపారు. వారికి పడవ నడపటంలో తగిన నైపుణ్యం లేకపోయినా వారు పడవ ప్రయాణానికి ప్రయత్నించడంతో అది బోల్తా కొట్టింది. వర్షం కురుస్తున్నప్పటికీ స్థానికుల సహకారంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. తదనంతరం, ఉన్నతాధికారుల నుండి అనుమతి పొందిన తరువాత, తప్పిపోయిన వ్యక్తులను గుర్తించడంలో సహాయపడటానికి నిపుణులైన స్విమ్మర్‌లను పంపించాలని పోలీసులు జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాన్ని (ఎన్‌డీఆర్ఎఫ్) అధికారులకు లేఖ రాశారు. కాగా, ఘటనా స్థలాన్ని ఎన్టీఆర్ జిల్లా డిసిపి టి హరికృష్ణ, విజయవాడ నార్త్ జోన్ ఏసిపి రాజారావు, సందర్శించి చెరువులో గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

25 నుంచి జీ తెలుగు ఆదివారమూ సీరియల్స్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: జీ తెలుగులో ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్ ని ఇక నుంచి ఆదివారం కూడా సిద్ధమైందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ ఈ నెల 25 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయన్నారు. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, మా అన్నయ్య, నిండు నూరెళ్ళ సావాసం, మేఘసందేశం, పడమటి సంధ్యారాగం, త్రినయని సీరియల్స్ ఇకనుంచి ఆదివారం కూడా తమ అభిమానులను అలరిస్తాయన్నారు. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సాయంత్రం 6 గంటలకు, మా అన్నయ్య 6:30 గంటలకు, నిండు నూరేళ్ళ సావాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంటలకు, పడమటి సంధ్యారాగం 8 గంటలకు, త్రినయని 8:30 గంటలకు ప్రసారం కానున్నాయన్నారు. మధ్యాహ్నం సీరియల్స్ మాత్రం యథాతథంగా సోమవారం నుంచి శనివారం వరకు వాటి సమయాల్లో ప్రసారమై ప్రేక్షకులను అలరిస్తాయన్నారు. ఈ నాన్ స్టాప్ సీరియల్ ట్రీట్‌తో పాటు ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బ్లాక్ బస్టర్ హిట్ పిండం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ను కూడా అందిస్తోందన్నారు.

ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో శారదా విద్యాసంస్థల విద్యార్థి ప్రథమస్థానం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: శారదా విద్యా సంస్థలలో" జూనియర్ ఇంటర్ యమ్.పి.సి చదువుతున్న విద్యార్థి పి. నితీష్ నాగసాయి ఈ నెల 16 నుండి 18 వరకు హర్యానా రాష్ట్రంలో హర్యానా ఒలంపిక్ భవన్ తౌ దేవిలాల్ స్పోర్ట్స్ కాంప్లెక్సో జాతీయస్థాయిలో జరిగిన ఆల్ ఇండియా కరాటే చాంపియన్ పోటీలలో ప్రథమ స్థానాన్ని సాధించాడు. తమ విద్యార్థి పి. నితీష్ నాగసాయి జాతీయస్థాయిలో జరిగిన ఆల్ ఇండియా కరాటే చాంపియన్ పోటీలలో ప్రథమ స్థానం సాధించడం తమకు ఎంతో గర్వంగా ఉందని, ఇకపై జరిగే పోటీలలో కూడా ప్రథమ స్థానంతో పాటు మరెన్నో పతకాలను సాధించాలని, విద్యార్థులు అటు చదువుతో పాటు ఇటు ఆటలలో కూడా ఆసక్తిని చూపించాలని తెలుపుతూ శారద విద్యాసంస్థల ఛైర్మన్ డా? వై రమేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి పి. నితీష్ నాగసాయిని అభినందించారు. ఆటలతో మానసిక, శారీరక ఆహ్లాదకరమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని కళాశాల అడ్వైజర్ ఈ.యస్.ఆర్.కె.ప్రసాద్ కళాశాల జి.యమ్.జి.వి రావు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు పి.నితీష్ నాగసాయిని అభినందించారు.

విజయవాడ లో మొహమ్మద్ ఖాన్ డైమండ్, జ్యూయలర్స్ నూతన షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: నమ్మకం నాణ్యత . నైపుణ్యతకు పేరుగాంచిన మొహమ్మద్ ఖాన్ డైమండ్ & జ్యూయలర్స్ నూతన షో రూమ్ గురువారం నగరంలోని రాఘవయ్య పార్కు ఎదురుగల యం జి రోడ్డులో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మొహమ్మద్ ఖాన్ డైమండ్, జ్యూయలర్స్ మేనేజింగ్ పార్టనర్ ఇర్ఫాన్ ఖాన్ మాట్లాడుతూ ప్రారంభం ఆఫర్ ను కొనుగోలు దారులకు అందిస్తున్నట్లు తెలిపారు. బంగారు ఆభరణాల పై ఒక గ్రాము కు 300 రూపాయలు, వజ్రాభరణాలపై 15000 వరకు తగ్గింపు కు ధరలకు అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. అత్యంత నాణ్యత ప్రమాణాలతో బంగారు, వజ్రాభరణాలను వినియోగదారులకు అందజేస్తున్నట్లు వెల్లడించారు. బంగారు ఆభరణాలను లైట్ వెయిట్ ప్రత్యేకంగా తయారు చేయించి వినియోగదారులకు అందుబాటులో ఉంచి నట్లు తెలిపారు. అనేక రకాల అధునాతమైన డిజైన్లు కొనుగోలుదారుల కోసం తీసుకువచ్చినట్లు తెలిపారు. బంగారు, వజ్రాభరణాలతో పాటుగా వెండి ఆభరణాలను విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లో మొహమ్మద్ ఖాన్ డైమండ్, జ్యూయలర్స్ పార్టనర్ ఫజలుల్లా రహమాన్ ఖాన్, కె ఎం మునీరుద్దీన్, మేనేజర్ బి. ఎల్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి బాధితులపై వివక్ష తగదు

విశాలాంధ్రబ్యూరో-మచిలీపట్నం : హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తు లపై వివక్షత చిన్న చూపు తగదని అంకిత సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ టి అరుణ్ కుమార్ అన్నారు. గురువారం గుడివాడ బిఎస్ఎన్ జూనియర్ కళాశాలలో జరిగిన మీకు తెలుసా? అనే అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. హెచ్ఐవి/ ఎయిడ్స్ ఆక్ట్ 2017. ఏ ఆర్ టి మందులు, టోల్ ఫ్రీ నెంబర్1097 గుర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిబ్బంది రెండు నెలలు ప్రోగ్రాం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో బిఎస్ఎన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.సత్యనారాయణ. కాలేజ్ సిబ్బంది, అంకిత సంస్థ ఏఎన్ఎం జి లావణ్య, కార్యకర్తలు కె లక్ష్మీ సరోజినీ, కే పార్వతి, బి లలిత, బి నాగ మారుతి, సిహెచ్ క్రాంతి, ఎం రాజమ్మ, డి జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఫాస్ట్రాక్ స్మార్ట్ నుంచి బోల్డ్ అండ్ ఫ్యాషన్ ఫార్వర్డ్ మెటల్ సిరీస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): యువత కోసం భారతదేశపు ప్రముఖ ఫ్యాషన్ టెక్ బ్రాండ్ ఫాస్ట్రాక్ స్మార్ట్, తమ నూతన శ్రేణి ఆకర్షణీయమైన మెటల్, సాంకేతికంగా అధునాతన స్మార్ట్‌వాచ్‌ల యొక్క కొత్త శ్రేణిని పరిచయం చేసింది. ఈ శక్తివంతమైన కొత్త కలెక్షన్ సజావుగా నాణ్యమైన డిజైన్‌ను, అత్యా ధునిక ఫీచర్లతో సరస మైన ధరను మిళితం చేస్తుంది. ఈ మెటల్ సిరీస్ విడుదల సందర్భంగా టైటాన్ కంపెనీ లిమిటెడ్ వేరబుల్స్ సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ ఆదిత్య రాజ్ మాట్లాడుతూ, "ఫాస్ట్రాక్ స్మార్ట్ దాని ప్రత్యేక శైలి, సాంకేతికతతో యూత్ ఫ్యాషన్‌ని పునర్నిర్వ చించింది. ట్రెండ్‌సెట్టింగ్‌ను అందించడం లో మా నిబద్ధతకు మెటల్ సిరీస్ నిదర్శనం. ఈ కలెక్షన్ స్మార్ట్‌వాచ్ విభాగాన్ని మాత్రమే కాకుండా ఆధునిక యువతకు ఆకర్షణీయమైన యాక్సెసరీగా మారు తుందని మేము నమ్ముతున్నాము. ఫాస్ట్రాక్ స్మార్ట్ వద్ద, మేము వెరబల్ సాంకేతికతలో అగ్రగామిగా ఉండటానికి కట్టుబడి ఉన్నాము" అని అన్నారు.

రౌడీషీటర్ పై కత్తులతో దాడి

దాడికి పాల్పడినవారిలో ఇద్దరు రౌడీషీటర్లు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): రౌడీషీటర్ పై ముగ్గురు వ్యక్తులు కత్తులతో దాడిచేసి గాయపరిచారు. దాడికి పాల్పడినవారిలో కూడా ఇద్దరు రౌడీషీటర్లు ఉన్నారు. గుణదలలో బుధవారం రాత్రి ఈ ఘటన జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం.. గుణదల బెల్లంకొండనగర్ కు చెందిన రౌడీషీటర్ మధిర అరుణ్ కుమార్ అలియాస్ పెద్దిరాజు(24)పై గతంలో నగర బహిష్కరణ విధించడంతో తాడేపల్లిలోని మహానాడు ప్రాంతంలో ఉంటున్నాడు. అయినా అతను తరుచూ గుణదల వస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన అతని ప్రత్యర్థులు సుంకర చందు, అరుణ్, జోజి, ఆకాష్ లకు, అరుణ్ కుమార్ కు మధ్య రెండు రోజుల కిందట గొడవ జరిగినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అరుణ్ కుమార్ పై బుధవారం రాత్రి ముగ్గురు కలిసి కత్తులతో ఛాతి, చేతులపై దాడి చేశారు. గాయపడిన అరుణ్ కుమార్ ను కుటుంబ సభ్యులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దాడికి పాల్పడిన చందు, అరుణ్, ఆకాష్, జోజి కోసం పోలీసులు గాలిస్తున్నారు. వీరిలో సుంకర చందు, జోజి కూడా రౌడీషీటర్లు కావడం విశేషం.

చోరీలపై అవగాహన

విశాలాంధ్ర అవనిగడ్డ : దివిసీమ ప్రజలకు ఆటో ద్వారా మైక్ ప్రచారం చేస్తూ దొంగతనాలపై సీఐ జి యువకుమార్ అవగాహన కల్పించారు. ఇంటి నుండి ఇంటి యజమానులు బయటకు వెళ్ళే సమయంలో ఇంటికి తాళం వేసి, తాళాలు ఇంటి వద్ద ఎక్కడా కాకుండా వారి వెంటే తీసుకువెళ్ళాలని సూచించారు.

కొత్తవరంలో రైతులతో పొలం బడి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన పంటలను పండించాలని గుడ్లవల్లేరు మండల వ్యవసాయ అధికారి లోయ సునీల్ గారు పేర్కొన్నారు. మండలంలోని కొతవరం గ్రామంలో పొలంబడి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి లోయ సునీల్ మాట్లాడుతూ రైతుల అవసరం మేరకు మాత్రమే ఎరువులు, పురుగుమందులు వినియోగించాలని రైతులకు సూచించారు. సెప్టెంబర్ 15వ తేదీలోగా ఈ పంట నమోదు ప్రతి ఒక్క రైతు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల వ్యవసాయ అధికారి లోయ సునీల్ గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్ శస్త్రచికిత్సలో కొత్త శకానికి నాంది పలికిన అపోలో క్యాన్సర్ సెంటర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రొమ్ము క్యాన్సర్ కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మొట్టమొదటి యూనిపోర్టల్ రోబోటిక్ అసిస్టెడ్ బ్రెస్ట్ సర్జరీని హైదరాబాద్ అపోలో క్యాన్సర్ సెంటర్ నిర్వహించింది. అపోలో క్యాన్సర్ సెంటర్ సర్జికల్ ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో బృందం ప్రదర్శించిన ఈ వినూత్న శస్త్రచికిత్స సాంకేతికత, ప్రత్యేకమైన ఖచ్చితత్వంతో ప్రయోజనాలను అందిస్తుంది. ఇది పైన పేర్కొన్న రాష్ట్రాల్లో రొమ్ము క్యాన్సర్ల చికిత్సలో కొత్త శకానికి నాంది పలుకుతుంది. వినూత్న శస్త్రచికిత్స గురించి డాక్టర్ గౌడ్ మాట్లాడుతూ, "చంకలో కేవలం 3 సెం.మీ. చిన్న కోతను ఉపయోగించి, శస్త్రచికిత్స బృందం అధునాతన డా విన్సీ ఎక్స్ఐ ఆర్మ్ ద్వారా రొమ్ము ప్రాంతాన్ని యాక్సెస్ చేసింది. యు-ఆర్ఏబిఎస్ టెక్నిక్ రొమ్ము క్యాన్సర్‌కు నివారణ విధానాన్ని అందించడమే కాకుండా, శస్త్రచికిత్స తర్వాత రోగులు వారి శరీర ఇమేజ్‌ని నిలుపుకునేలా కూడా ఇదినిర్ధారిస్తుంది. మా రోగుల మానసిక క్షేమానికి ఇది చాలా కీలకం" అని పేర్కొన్నారు. ఈ చికిత్స ఫలితాలు అత్యంత ఆశాజనకంగా ఉన్నాయని అపోలో క్యాన్సర్ సెంటర్ తెలంగాణ రీజియన్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర బాబు తెలిపారు.

ఉత్సవ్ ఫిక్స్ డ్ డిపాజిట్పై మెరుగైన వడ్డీ రేట్లను ప్రకటించిన ఐడిబిఐ బ్యాంక్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బ్యాంక్ పరిమిత కాలానికి మదుపు చేసే ఉత్సవ్ ఫిక్స్ డిపాజిట్ స్కీమ్ మెరుగైన వడ్డీ రేట్లను ప్రకటించింది. బ్యాంక్ 444 రోజులు మరియు 375 రోజుల ప్రత్యేక పదవీకాలాలపై వడ్డీ రేట్లను పెంచింది. ఇప్పుడు గరిష్ట వడ్డీ రేటు 7.85%, ఏడాదికి 7.75% అందిస్తోంది. ఈ మెరుగుదల అధిక రాబడి కోరుకునే వినియోగదారులకు ఉత్సవ్ ఫిక్స్ డిపాజిట్ని మరింత ఉత్తమ ఎంపికగా చేస్తుంది.

ది అల్టిమేట్ పార్టీ స్మార్ట్ ఫోన్ ఒప్పో ఎఫ్ 27 5జి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కొత్త హాలో లైట్ ఉన్న ఒప్పో ఎఫ్27 5జిని భారతదేశం లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. మీరు వినే సంగీతానికి అనుగుణంగా వెనుక భాగంలో ఎల్ఈడి సర్కిల్, అధునాతన ఏఐ కెమెరా ఫీచర్లు మీరు స్నే హితులతో షేర్ చేయగలిగిన, సోషల్ మీడియాలో పోస్ట్ చేయగల పార్టీ చిత్రాలను కలెక్ట్ చేసుకునేం దుకు ఇది మిమ్మల్ని అనుమతిస్తుంది. అంబర్ ఆరెంజ్, ఎమరాల్డ్ గ్రీన్ అనే రెండు రంగుల్లో, 128 జిబి స్టోరేజ్ తో రూ.22,999లకు, 256 జిబి వేరియంట్ రూ. 24,999 ధరలో ఒప్పో ఎఫ్ 27 5జి లభిస్తుంది. ఫోన్ ను డెస్క్ పై ఉంచినప్పుడు మీకు సందేశాలు, అప్డేట్లను నిశ్శబ్దంగా తెలిపేందుకు ఈ హాలో లైట్ కాన్ఫిగర్ చేస్తుంది.

శామ్‌సంగ్ నుంచి ఏఐ వాషింగ్ మెషీన్‌ల శ్రేణి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, ఈ సంవత్సరం పండుగ సీజన్‌కు ముందు 10 వాషింగ్ మెషీన్‌లను పరిచయం చేయబోతున్నట్లు ప్రకటించింది. కంపెనీ ఈ నెలాఖరులో విడుదల చేయబోతున్న దాని రాబోయే ఫ్రంట్ లోడ్ ఏఐ పవర్డ్ వాషింగ్ మెషీన్ కోసం ఇటీవల టీజర్‌ను విడుదల చేసింది. కంపెనీ యొక్క హైఎండ్ బెస్పోక్ ఏఐ సిరీస్ గృహోపకరణాలు, మెరుగైన కనెక్టివిటీని, స్మార్ట్ హోమ్ అనుభవాన్ని మార్చడానికి సిద్ధంగా ఉన్న తెలివైన, వినియోగదారు స్నేహపూర్వక పరిష్కారాలతో అనుకూలమైన అనుభవాలను అందిస్తాయి. ఈ శ్రేణి శామ్‌సంగ్ ఇండియా మొత్తం వాషింగ్ మెషీన్ల పోర్ట్‌ఫోలియోను గణనీయంగా విస్తరింపజేస్తూ లాండ్రీ మార్కెట్‌లో గేమ్ ఛేంజర్‌గా ఉంటుందని భావిస్తున్నామని శామ్‌సంగ్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది.

అన్ని గ్రామాల్లో ఒకేసారి గ్రామసభలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని 22 గ్రామాలలో ఆగస్టు 23 వ తేదీన గ్రామసభలు నిర్వహించాలని వీరులపాడు మండల ఎంపీడీఓ అరుంధతీదేవి ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి చెయ్యవలసిన కొత్త పనుల మంజూరు నిమిత్తం గ్రామసభలు నిర్వహించాలని ఆమె కోరారు. ప్రతి గ్రామ సభ లో సర్పంచ్ అధ్యక్షతన వివిధ శాఖల సిబ్బంది హాజరు అయ్యి పనులను ఆమోదింపచేసుకోవాలని ఆమె తెలిపారు.

గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి : సీఐ

విశాలాంధ్ర- కంకిపాడు : విద్యార్థు లకు గంజాయి, మత్తు పదార్థాల భారీన పడకుండా జాగ్రత్త పడాలని సీఐ మురళీకృష్ణ అన్నారు. కంకిపాడు ఉన్నత పాఠశాలలో గురువారం మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం హెచ్ఎం భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిస కాకుండా జాగ్రత్త ఉండాలన్నారు. గంజాయి రవాణా చేసే వారిని, మత్తు పదార్థాలుసేవించే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వీటిపై సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ట్రాఫిక్ నియమాలు, పోస్కో చట్ట, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎస్సై సందీప్, స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

My Client M/s. Aruna Motors Pvt.Ltd., Regd.Office: Door No. 48-10-12, Ramachandra Nagar, Opp. to Dr. NTR Health University, Vijayawada-520008 erstwhile Branch at Guntur hereby state that the following Customers

Sl. No.	Name of the Customer/ Owner	Vehicle Number	Model Renault	Date of Placing the Vehicle in Service Centre
1.	Kurra Naresh	AP-39/CT-9452	Kwid	21-01-2021
2.	G.Anil Kumar	AP-37/BQ-0234	Koleos	24-01-2023
3.	Radhakrishna	AP-07/BC-0555	Fluence	03-12-2020

have placed their Vehicles detailed above on the respective dates mentioned therein. In spite of repeated reminders to the Customers' mobiles, there is no response from the Customers. That, our client Unit was closed at Guntur and the Vehicles kept idle for long time, in view of the closure of the business at Guntur, there is no possibilty of retaining the vehicles any more. That, the Customers also liable for parking charges. Hence, my clients call upon the above said 3 Customers to come and collect their Vehicles within 15 days from the date of this publication, failing which the Vehicles will be sent to Scrap and the accured amounts will be adjusted towards parking and other charges and the balance amount if any will be claimed by my client. This is final intimation through Newspaper as the Customers have not provided their addresses and other details at the time of handingover Vehicles. Hence, the General Notice.

Date : 19-8-2024

Kothapalli Ajay Kumar
Advocate For
M/s. Aruna Motors Pvt. Ltd.,

పాల ఉత్పత్తిదారులకు బోనస్

విశాలాంధ్ర-పెదన: గుడ్లవల్లేరు క్లస్టర్‌పరిధిలోని పెదన మండలం కట్లపల్లి సంఘంలో 2023-24 సంవత్సరానికి రూ.1,11,060 బోనస్ పంపిణీ చేసినట్లు కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు అర్జ వెంకట్ నగేష్ తెలిపారు. మొత్తం 94 మంది పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేశామని మొదటి బహుమతిగా ముక్కు వెంకయ్య బోనస్ పైకం13, 957 రూపాయలు మరియు స్టాండ్ ఫ్యాన్ బహుమతిగా ఇవ్వటమైనదని ద్వితీయ బహుమతిగా ముక్కు హనుమంతరావు 6,800 రూపాయలు బోనస్ పైకంతో టేబుల్ ఫ్యాన్ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల శీతల కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సంఘం అధ్యక్షులు ముక్కు వీర వెంకటేశ్వరరావు, సూపర్వైజర్ బసవరాజు కుమార్, వేతన కార్యదర్శి రాము, టెస్టర్ గణేష్ మరియు పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు విరాళం

విశాలాంధ్ర-గుడివాడ : అన్నం పరబ్రహ్మ స్వరూపమని కెటిఆర్ మహిళా కళాశాల కార్యదర్శి పర్వతనేని నిర్మల, ప్రిన్సిపల్ ఎం.సుమలు అన్నారు. గురువారం స్థానిక కెటిఆర్ కళాశాల నుండి విద్యార్థినులు అన్న క్యాంటీన్‌కు రూ.10 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల కార్యదర్శి, ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఎల్‌ఓలు ఇంటింటి సర్వే నిర్వహించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మండలంలోని పోలింగ్ కేంద్ర అధికారులు సెప్టెంబరు నాలుగో వారం లోపుగా ఇంటింటి సర్వే నిర్వహించి ప్రస్తుత ఓటర్ల స్థితిగతులను పరిశీలించాలని మొవ్వ తాసిల్దార్ కే మస్తాన్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో గురువారం చీఫ్ ఎలక్టోల్. ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన బివిఎల్ఓ లకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోబి ఎల్ ఓ లతోపాటు సూపర్వైజర్స్ గా వ్యవహరించే డిప్యూటీ తాసిల్దార్లు సిహెచ్ గోపాలరావు, కే శ్రీనివాసరావు, ఆర్ ఐ ఈడే విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎండీఓ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎంపీపీ

విశాలాంధ్ర-కూచిపూడి : కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం గత ఆరు నెలలుగా "తల్లికి వందనం"పేరుతో అమలు పరుస్తున్నమొక్కలునాటే కార్యక్రమం గురువారంతో ముగిసిందని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ ఉపాధి పథకం ఏ.పీ.వో. కే. లక్ష్మీరెడ్డి పేర్కొన్నారు.. ఈ సందర్భంగా మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కొండేటి ఇందిర కార్యాలయ ప్రాంగణంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటిన మొక్కలను కాపాడుకోవడంలో అధికారులు సిబ్బంది అప్రమత్తంగా మెలగాలని ఆశించారు. ఆ మొక్కలను పెంచడంలో అధికారులు జాగ్రత్త వహించి కేంద్ర ప్రభుత్వ లక్ష్యాన్ని చిత్తశుద్ధితో కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ జి. సుధా ప్రవీణ్, ఈ.వో.పి.ఆర్.డి. వీర్ల సీతారామరాజు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏ.పీ.వో. కే. లక్ష్మీరెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : అపరిష్కృతంగా ఉన్న పి.ఎఫ్, ఈ. ఎస్.ఐ సమస్యలని నిరసిస్తూ శానిటేషన్ సిబ్బంది సమ్మె శంఖం పూరించారు. మచిలీపట్నం గవర్నమెంట్ ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది, ప్రభుత్వ మెడికల్ కళాశాల శానిటేషన్ సిబ్బంది తమ పీఎఫ్, ఈఎస్ఐ నిధుల కైంకర్యాన్ని నిరసిస్తూ సమ్మె బాట పట్టారు. అందులో భాగంగా అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ యూనియన్ తరపున జి జి హెచ్ మెడికల్ సూపర్నెంట్ ,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి కి గురువారం సమ్మె నోటీసులు అందజేశారు. మూడేళ్లుగా శానిటేషన్ కాంట్రాక్టర్ అయిన ఫస్ట్ ఆబ్జెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫస్ట్ ఆబ్జెక్ట్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం తమ జీతాలనుండి మినహాయించిన 1.5 కోట్లుకి పైగా సొమ్ముని కార్మికుల ఖాతాల్లోకి జమ చేయకుండా ఘరానా మోసానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 4వ తారీఖు వరకు సమ్మె నోటీసు గడువు 14 రోజులు ఉంటుందని, ఈలోగా తమ సమస్యలు పరిష్కారం జరగాలని అలా కాని పక్షంలో సెప్టెంబర్ 4వ తేదీ నుండి గవర్నమెంట్ హాస్పిటల్, మెడికల్ కాలేజ్ శానిటేషన్ సిబ్బంది నిరవధిక సమ్మెకు ఉపక్రమిస్తారని తెలిపారు. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ అయిన డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ నాలుగో తారీఖు లోపునే కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కారం అయ్యేలా తాను చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కుంపటి జయాకర్ బాబు, మచిలీపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ బ్రాంచ్ ప్రెసిడెంట్ టీ.దుర్గ భవాని, మెడికల్ కాలేజ్ బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎం నీరజ, యూనియన్ లీడర్లు అపర్ణ, రమణ, వి.లక్ష్మి లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : ఎంపిడిఓ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన 'ఏక్ పేడ్ మాకే నామ్' పిలుపు మేరకు గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ అధికారిణి డి. కృష్ణవేణి మరియు గుడ్లవల్లేరు స్థానిక నాయకులు గుడ్లవల్లేరు స్థానిక పంచాయితీ కార్యాలయంలో వారి మాతృమూర్తి పేరిట ఒక్కో మొక్కను నాటారు. ప్రతి ఒక్కరూ ఈ స్ఫూర్తితో మొక్కలు నాటుతూ అమ్మను గౌరవించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు పంచాయితీ కార్యదర్శి ఎవిఎల్. నరసింహారావు, మండల గ్రామ విస్తరణాధికారి దిలీప్ కుమార్, పంచాయితీ కార్యదర్శి ఉమామహేశ్వరరావు, గుడ్లవల్లేరు పంచాయితీ మరియు సచివాలయాల సిబ్బంది, గుడ్లవల్లేరు టీడీపీ నాయకులు వల్లభనేని వెంకటరావు, పొలవరపు వెంకటరావు, చాపరాల బాలాజీ, వల్లభనేని సుబ్బారావు (గుడ్లవల్లేరు మాజీ సర్పంచ్), కోళ్ళ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్ మురుగు తొలగింపు

విశాలాంధ్ర-పమిడిముక్కల : మచిలీపట్నం -విజయవాడ జాతీయ రహదారి లో గోపువాని పాలెం వద్ద గల అండర్ పాస్ వద్ద చిన్నపాటి వర్షానికి మూడు అడుగుల నీరు నిలిచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ప్రమాదాలు కు మానవాతా దృక్పథం తో ఉయ్యూరు కే.సి.పి మరియు రోటరీ క్లబ్ వారు నీటిని తొలగించారు. ఈ నేపథ్యంలో కే.సి.పి.మరియు రోటరీ క్లబ్ ఉయ్యూరు వారు ప్రజల అవస్థలు చూడలేక చిన్న మోటర్ ఇంజన్ తో నీటిని తోడుతున్నామని రోటరీ అధ్యక్షుడు చొప్పరపు నాగ సుబ్రహ్మణ్యం తెలిపారు.రహదారి లో వెళ్ళేవారు,వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,ఎన్.ఎ.హెచ్.ఐ.వారి కోసం వాకబు చేసినా ఉపయోగం లేదని, వారు దీనికి పరిష్కార మార్గం చూడాలని అండర్ పాస్ గోడలు త్వరలో దెబ్బ తింటాయని అన్నారు.

యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ ఘటన విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కొత్తపేటకు చెందిన గోపి(26) ఆటోడ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతని ఇంకా పెళ్లి కాలేదు. తల్లితో కలిసి నివాసముంటున్నాడు. చెడు వ్యాసనాలకు బానిసై, క్రికెట్ బెట్టింగ్‌లో అర్థికంగా అప్పులపాలై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శ్రీనివాస్ మహల్ సమీపంలోని కాల్ మనీ వడ్డీ వ్యాపారుల వేధింపుల కారణంగానే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రచారం జరుగుతోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అజిత్ సింగ్ నగర్ వాంబే కాలనీ వున్న మాతృదేవోభవ వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. విదేశాల్లో ఉన్న తెలుగు కుటుంబాలు వివిధ మాధ్యమాల్లో ద్వార డాక్టర్ బ్రహ్మా సోషల్ సర్వీస్ సొసైటి గురించి తెలుసుకొని మాతృదేవోభవ వృద్ధుల అన్నదాన వితరణకు చేయూతనివ్వాలని, నిరాధరణకు గురైన వృద్ధులను ఆదుకోవడం సంతోషకరం అని సొసైటి అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మానంత కుమార్ అభినందించారు. సొసైటి ప్రధాన కార్యదర్శి కొండాయ గుంట రాము మాట్లాడుతు వివాహం సందర్భంగా వృద్ధులకు అన్నదాన వితరణకు సహకారం అందించిన నెమలపురి విక్రమ్ సూరి, శరత్ వల్లరికి శుభాకాంక్షలు అందచేశారు.

రోడ్లపై గుంతల పై స్పందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పమిడిముక్కల: మంటాడ- లంకపల్లి రహదారి లో కపిలేశ్వరపురం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న వదిలేసిన రహదారి సమస్యను స్థానికులు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా దృష్టి కి తీసుకెళ్ళారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వర్ల రహదారి లోని గుంతలు పూడ్చడానికి గ్రావెల్ తోలి జెసిబి తో పనులు ప్రారంభించారు.నిత్యం ఈ రహదారి రద్దీ గా ఉంటుందని, వర్షం వస్తే గోతులలో నీరు నిలిచి ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం.ఎమ్మెల్యే చొరవ తో సమస్య తీరుతుందని ప్రయాణికులు అంటున్నారు.ఎమ్మెల్యే వర్ల సదరు పనులను స్వయం గా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తాతినేని ప్రదీప్ శ్రీను కొల్లిపర బాబి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్త కుటుంబానికి సామినేని పరామర్శ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : నల్లబోతుల వెంకటేష్ కుమారుడికి ఇటీవల తలకు ఆపరేషన్ జరిగి డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చారనే విషయాన్ని తెలుసుకుని గురువారం పెనుగంచిప్రోలు గ్రామంలో స్వగృహానికి వెళ్లి పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్. మాజీ ఎమ్మెల్యే.సామినేని.ఉదయభాను. ఈ కార్యక్రమంలో నేడ్ కా ప్ మాజీ చైర్మన్ వేల్పుల రవికుమార్. కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు. విజయవాడ కనకదుర్గ దేవస్థానం డైరెక్టర్ నంబూరు రవికుమార్ . రాష్ట్ర మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి. రాష్ట్ర మాజీ మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు. రాష్ట్ర బీసీ నాయకులు చేని రాంబాబు. జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వేముల నాగరాజు. తదితరులు పాల్గొన్నారు

కోసూరు,నిడుమోలులో శానిటేషన్ పనులు

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత పై జిల్లా అధికారులు దృష్టి పెట్టడంతో పంచాయతీలు కూడా ఆ దిశలో పయనిస్తున్నాయి. ఇటీవల గ్రామాలలో వైరల్ ఫీవర్లు ప్రబ్బరిల్లటంతో అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు శానిటేషన్, క్లోరినేషన్, దోమల నిర్మూలన మందు ఫాగింగ్ చేయిస్తున్నారు. దీనిలో భాగంగానే గురువారం మొవ్వ మండలంలోని కోసూరు, నిడుమోలు గ్రామాలలో ఈ కార్యక్రమాల నిర్వహించారు. విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై గల నిడుమోలు గ్రామంలో ప్రధానరోడ్డుపై,అంతర్గత రహదారులలోఇరువైపులా చెత్తాచెదారాలనుతొలగించి సున్నం బ్లీచింగ్ చల్లించారు. అలాగే కోసూరులో సైతం ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

డిస్ట్రిక్ గవర్నర్ నామిని ఉదయ్ సుధీర్ పిలానికి సన్మానం

విశాలాంధ్ర-తెనాలి : రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వ ర్యంలో గురువారం డిస్ట్రిక్ గవర్నర్ నామిని ఉదయ్ సుధీర్ పిలానిని క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షులు ఈదర శ్రీనివాస్ మాట్లా డుతూ మూడు తరముల నుండి ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తూ, రోటరీ ఫౌండేషన్‌కు ప్రతి సంవత్సరం వేల డాలర్లు పంపిస్తూ డిస్ట్రిక్‌లో 3150 సేవా కార్యక్ర మాలు చేస్తూ అందరికి ఆదర్శంగా నిలిచిన ఉదయ్ సుధీర్ పిలాని నేటి యువతకు ఆదర్శంగా నిలిచార న్నారు. క్లబ్ తరపున ఆయనను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉంద న్నారు. కార్యక్రమంలో పిడిజి అన్నే రత్న, వై.ప్రభాకర్, గుత్తా వెంకటరత్నం, వెంకటేశ్వర రావు, ఉపేంద్ర, జీవి నారాయణ, పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

విశాలాంధ్ర-తాడికొండ : నేటి సమాజంలో బాల్య వివాహాలను అరికట్టవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఫిరంగిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ పి.ప్రసున కోరారు. రావెల జిల్లా పరిషత్తు హైస్కూల్లో గురువారం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పి.వెంకటేశ్వర్లు, ఎంఈఓ-2 డి.ప్రభాకర్‌రావు, ప్రధానోపాధ్యాయులు ఎన్వీ నాగమణి, సూపర్‌వైజర్ సిహెచ్ కళావతి, పలువురు అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

వివక్షత లేకుండా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వంలో ఎటువంటి వివక్షత లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ ంలో టీడీపీ కార్పొరేటర్లు గెలిచిన ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేయ కుండా వివక్షత చూపారని, కూటమి ప్రభుత్వంలో వివక్షత లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

నాయుడు ఆదేశించారని ఎమ్మెల్యే అన్నారు. స్థానిక 9వ డివిజన్ ఆంజనే యస్వామి గుడి రోడ్‌లో రూ.46.50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్‌లకు గురువారం ఎమ్మెల్యే నసీర్ కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత గుంటూరులో రోడ్లు, డ్రైనేజీ సమ స్యలు త్వరలోనే పరిష్కరించ బోతు న్నామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి పరుగులు తీస్తుం దని అన్నారు. కార్యక్రమంలో కార్పొ రేటర్ యల్లావుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాస్, జస్వంత్, అల్లం బాజీ, జడ సురేష్, వెంకటేశ్వర్‌రావు, పాల్గొన్నారు.

హోర్డింగ్స్‌పై కమిషనర్ కన్నెర్ర

- ఫీజులు చెల్లించని హోర్డింగ్స్ తొలగించాలని ఆదేశం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరపాలక సంస్థ అనుమతితో నగరంలో ఏర్పాటు చేసిన ప్రతి ప్రకటన బోర్డ్ నిర్దేశిత మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజులు చెల్లించాలని, ఫీజులు చెల్లించని, అనుమతి లేని బోర్డ్‌లను తొలగిస్తామని గుంటూరు నగరపాలక సంస్థ కమిష నర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం పట్టణ ప్రణాళిక అధికారులు నగరంలోని పలు ప్రాం తాల్లో ఫీజులు చెల్లించని, అనధికార

హోర్డింగ్‌లను, బోర్డ్‌లను, ఫ్లెక్సీలను తొలగించారు. ఈ సందర్భంగా కమిష నర్ మాట్లాడుతూ గుంటూరు నగరం లో నగరపాలక సంస్థ నుంచి అను మతి పొందిన ప్రకటనల హోర్డింగ్స్ యజమానులు మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజులు సక్రమంగా చెల్లించాలని, లేకుంటే సదరు బోర్డ్‌లను తొలగించి, ఫీజుల వసూళ్లకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామ న్నారు. బుధ వారం నుంచి నగరంలో పట్టణ ప్రణాళిక అధికారులు సుమారు 120కి పైగా అనధికార హోర్డింగ్‌లను తొలగించార న్నారు. అనధికార బోర్డులు, హోర్డింగ్స్ నగరంలో ఉండడానికి వీలు లేదని, అటువంటి వాటిని వెంటనే తొలగించ డానికి పట్టణ ప్రణాళిక అధికా రులు స్పెషల్ టీంను అందుబాటులో ఉంచాలని సిటీ ప్లానర్‌ని ఆదేశించారు. ప్రకటనల బోర్డ్‌ల నిర్వాహకులు తప్పనిసరిగా బకాయి లతో పాటుగా ప్రస్తుత ఏడాది డిమాండ్ కూడా చెల్లించాలని అన్నారు.

పిల్లల ప్రవర్తనను గమనించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిశితంగా గమనిస్తే వారిలో తేడా ఉందో లేదో తెలుస్తుందని, తద్వారా పిల్లలు ధూమపానం, మద్యపానం, మత్తు పదార్థాలకు అలవాటయ్యారేమోనని గ్రహించవచ్చునని కేఎల్ యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ సూచిం చారు. గురువారం మంగళగిరి మండలంలోని నూతక్కి గ్రామంలో యూనివర్సిటీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వలంటీర్లు గ్రామంలోని ప్రధాన కూడలిలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా మానవహారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా చెడు వ్యసనాలకు బానిసలుగా మారితే వెంటనే సంరక్షణ కేంద్రాలకు తీసుకెళ్లి చికిత్స అందించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వలంటీర్లను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్ అభినందించగా, కార్యక్రమానికి పి.సురేష్, జి.చంద్రశేఖర్‌లు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మెగాస్టార్ చిరంజీవి సురేఖ రాంచరణ్ ఉపాసన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, గుంటూరు మిర్చి యార్డు మాజీ డైరెక్టర్ కొప్పుల విజయమాధవి ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు గురువారం స్థానిక బ్రాడి పేట శంకర్ విలాస్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపి అంధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి శంకర్ విలాస్ సెంటర్‌లో పేద మహిళలకు విజయమాధవి స్వచ్ఛందం గా చీరలు పంపిణీ చేశారు. సేవా సంఘం నగర అధ్యక్షుడు పుడలిశెట్టి రాఘవేంద్ర నాయుడు, మహిళా అధ్యక్షురాలు దార్ల మౌనికా నాయుడు, శంకర్, జిలాని, మంగయ్య, మర్రి శ్రీనివాసరావు, సుంకర నాగేశ్వరరావు, పద్మ, నవమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేడు 71శాతం మంది వృద్ధులకు కుటుంబ సభ్యుల నుంచి ఆర్థిక భరోసా లభించటం లేదని హెల్పేజ్ ఇండియా సంస్థ ఇటీవల విడుదల చేసిన నివేదికను అందరూ పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని సీనియర్ సిటిజన్స్ జిల్లా ఫోరం అధ్యక్షులు కె.సాంబయ్య అన్నారు. స్థానిక అవగా హన సంస్థ కార్యాలయంలో 'వృద్ధుల సంక్షేమం -సంఘాలు, ప్రభుత్వాల పాత్ర'అనే అంశంపై చర్చ గురు వారం జరిగింది. సాంబయ్య మాట్లాడుతూ భారతదేశం రాబోయే రోజుల్లో వయోధి కులకు ఎక్కువగా నెలవుకాబోతూ మరిన్ని సవాళ్ళను ఎదుర్కోనుం దన్నారు. 2036 నాటికి దేశ వ్యాప్తంగా బాల బాలికల సంఖ్య తగ్గిపోయి అరవై ఏళ్లు పైబడిన వారు అధికమవుతారని కేంద్ర ప్రభుత్వ తాజా నివేదిక వెల్లడిస్తుందన్నారు. విశ్రాంత ప్రధానో పాధ్యాయులు ఆర్వీ సింగరయ్య మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో వృద్ధులే ఎక్కువగా కనపడుతున్నారని, సామాజికంగా, ఆర్థికంగా అనేక పరిణామాలకు కారణమవుతున్న ఈ పరిస్థితి మారాలంటే పారిశ్రామిక ప్రగతికి చేయూతనిస్తూ ఉద్యోగాల సృష్టిలో ప్రభు త్వాలు చురుగ్గా వ్యవహరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో కొండా శివరామిరెడ్డి, నారపరెడ్డి, ఘనశ్యామా చార్యులు, హను మాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కనీస సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రిలో వైద్యులకు అవసరమైన కనీస సదుపాయా లను కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. శుశ్రుత హాలులో జూడాలు, వివిధ వైద్య విభాగాధిపతులు, పోలీస్, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ, నర్సింగ్ సిబ్బందితో వైద్యులకు అందించాల్సిన సదుపాయాలపై సమీక్షా సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి జూడాలు సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్ళారు. రక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్

చేశారు. వైద్యులను ఇబ్బందులు పెట్టిన..దాడులు చేసినా నాన్ బైలబుల్ కేసులు పెట్టే విధంగా చర్యలు తీసుకో వాలని సూచించారు. ఎంఎన్ఓలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డీపీపీ, డీఎస్‌లో ఫ్యాక్స్ పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూపరిం టెండెంట్‌ను కోరారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ వందమంది సెక్యూరిటీని నియమించేందుకు డీఎంఈకి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. ప్రతి ఐసీయూకు ఒక ఈసీజీ మిషన్ వెంటనే కొనుగోలు చేసి అందించాలని అయన కోరారు. డిఫిబులేటర్స్ కొనుగోలుకు ఏపి ఎంఎస్ ఐడిసికు ప్రతి పాదనలు పంపిస్తామని, ఎంఎన్ఓ, ఎఫ్ఎంఓలను నియమించా మని డీఎంఈకి ప్రతిపాదనలు పంపిస్తామని అయన అన్నారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీటీకే రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు.

స్వయం కృషి పురస్కార ప్రదానం

విశాలాంధ్ర-తెనాలి : సినీరంగంలో తన ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదిగిన చిరంజీవిని ఆదర్శంగా తీసుకొని ప్రతి సంవత్సరం పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన ఉన్నత స్థానాలకు ఎదిగిన వారిని గుర్తించి మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషి పురస్కారాలను ప్రదానం చేస్తున్న వంగవీటి రాధా రంగా స్మార క కాపు యువజన సేవా సమితి వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ అభినందనీయులని సీనియర్ న్యాయ వాది పొన్నం విజయకుమార్ అన్నారు. సీనియర్ సిటి జన్స్ భవనంలో జరిగిన మెగాస్టార్ చిరంజీవి స్వయం కృషి పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. 20 రూపాయలు కూలీ తీసు కునే స్థాయి నుండి 150 మంది కూలీలకు జీవనోపాధి కల్పించే స్థాయికి ఎదిగి యువతకు స్ఫూర్తిగా నిలిచిన ప్రముఖ బిల్డర్ కొండూరు శివయ్యను ఘనంగా సత్క రించి స్వయంకృషి పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమంలో కో ఆపరేటివ్ బ్యాంకు మాజీ సిఈఓ దైవాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, కఠారి హరీష్, గుంటూరు కోటేశ్వరరావు, కమ్మెల రజనీ, దివ్వెల ఏడుకొండలు, పేటేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

26న తాడేపల్లిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఈ నెల 26న తాడేపల్లి మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ కృష్ణ మందిరం వద్ద శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు శ్రీ కృష్ణ యూత్ సభ్యులు గురువారం ఓ ప్రకట నలో తెలిపారు. ఈ సందర్భంగా 26వ తేదీ ఉదయం స్వామివారికి విశేష పూజ కార్యక్రమాలు, 11 గంటలకు అన్నసంతర్పణ, సాయంత్రం 4 గంటలకు ఉట్టికొట్టట, రాత్రి 7 గంటలకు డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రధాన రహదారిపై జరిగిన ప్రమాదంలో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. బ్రాహ్మణపల్లికి చెందిన కొండూరు సీమోను(17) ద్విచక్ర వాహనంపై వెళ్తూ రెండు లారీల మధ్యలో ఇరుక్కుపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దాంతో ఆ బాలుని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంధ్యారాణి చెప్పారు.

ఉద్యోగులు నేత్రాలను సంరక్షించుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా ఉన్న ఈ రోజుల్లో నేత్రాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని సెంట్రల్ జీఎస్టీ కమీషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. గురువారం కన్నవారితోటలోని జీఎస్టీ భవన్‌లో వాసన్ ఐ కేర్ సంస్థతో కలిసి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా జీఎస్టీ ఉద్యోగులకు డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించి, తగిన జాగ్రత్తలు సూచించారు. నివారణ మార్గాలను కూడా తెలియజేశారు. అనంతరం సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ రంగంలో కంప్యూటర్‌తో అనుసంధానమైన ఉద్యోగులు వారి నేత్ర సమస్యలపై నిర్లక్ష్యం తగదని, మానవ అవయవాల్లో నేత్రానికి ఉన్న ప్రాధాన్యం ఎంతో విలువైందన్నారు. ప్రతి కార్యాలయంలోనూ ఉచిత వైద్య శిబిరాలను విరివిగా నిర్వహించి ఉద్యోగులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కమీషనర్ సాధు నరసింహారెడ్డి వెల్లడించారు. వాసన్ ఐ కేర్ చేస్తున్న సేవా కార్యక్ర మాలు ప్రశంసనీయమని కొనియాడారు. కార్యక్రమంలో జీఎస్టీ అడిషనల్ కమీషనర్ మధుసూధనరెడ్డి, జాయింట్ కమీషనర్ లక్ష్మినారాయణ, ఇతర అధికారులు నాగరాజు, జవహర్‌బాబు, గాదె శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన ముదిగొండ ప్రకాష్

విశాలాంధ్ర-తాడేపల్లి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గురువారం వారిక్యాంపు కార్యాలయంలో వైసీపీ తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముది గొండ ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు.

మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ బదిలీ

విశాలాంధ్ర-పొన్నూరు : ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఆదేశాల మేరకు గురువారం మున్సిపల్ కమిష నర్ల బదిలీల్లో భాగంగా పొన్నూరు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ బదిలీ అయ్యారు. తదుపరి ఆదేశాల వచ్చేవరకు కమిషనర్ నయుం అహ్మద్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ క్వార్టర్‌లో రిపోర్ట్ చేయాలని స్పెషల్ ఛీఫ్ సెక్రెటరీ అనిల్ సింగాల్ ఆదేశాలు జారీ చేశారు.

డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరరావు

విశాలాంధ్ర-నరసరావుపేట : పలనాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట డీఎస్పీగా కె.నాగేశ్వర రావు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. డిజిపి కార్యాలయంలో విధులు నిర్వహి స్తున్న నాగేశ్వరావును నరసరావుపేట డీఎస్పీగా ప్రభుత్వం బదిలీ చేసింది. ఫ్యాక్షనిస్టులను, రౌడీయిజాన్ని అణచి వేసి శాంతి భద్రతలను కాపాడటంలో సమర్థవంతమైన అధికారిగా పేరున్న నాగేశ్వరరావు 2017లో నరసరావుపేట డీఎస్పీగా విధులు నిర్వహించారు. తన సర్వీసులో ఎక్కువ కాలం ఎస్సైగా, సీఐగా పల్నాడు ప్రాంత ంతో పాటు గుంటూరు జిల్లాలో పని చేశారు. క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడైన నాగేశ్వరరావు ఉమ్మడి గుంటూరు జిల్లాలో జర్నలిస్టుల క్రీడా పోటీలకు తన వంతు సహాయ సహకారాలు అందించారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు అంబేద్కర్ సెంటర్ వద్ద గురువారం మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభించారు. రక్తదానం వలన ఎందరో ప్రాణాలు కాపాడవచ్చునని పేర్కొన్నారు. రక్తదానం చేసిన వారిని ఆయన అభినందించారు.

సెప్టెంబర్ 1 నుంచి విశాఖలో ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనం

విశాలాంధ్ర-దాచేపల్లి : సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో మూడు రోజుల పాటు విశాఖపట్నంలో ఏఐటీయూసీ జాతీయ సమ్మేళన కార్యక్రమాలు జరుగుతాయని ఈ శాఖ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమెర వెంకట్రావు తెలిపారు. గురువారం నారాయణపురంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ జాతీయ సమ్మేళనం కార్యక్రమాలను జయప్రదం చేయాలని ప్రజలు, పార్టీ శ్రేణులు, కార్మికులు, రైతు కూలీలకు పిలుపు నిచ్చారు. అనంతరం సమ్మేళనం నిర్వహణ ఖర్చులకు గాను రూ.10 వేల నగదు సాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ పాల్గొన్నారు.

పది, ఇంటర్ కోర్సులపై అవగాహన

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం స్టేట్ కో-ఆర్డినేటర్ ఎన్.అక్బర్ ఆలీ సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వారు పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుచున్న విద్యార్థులకు అందిస్తున్న వివిధ కోర్సులపై ఉపాధ్యాయులకు అవగాహన కలిగించారు. ఓపెన్ స్కూల్‌లో పదవ తరగతి ప్రవేశానికి 14 సంవత్సరములు, ఇంటర్మీడియట్‌కు 15 సంవత్సరములు కనీస అర్హత వయస్సుగా నిర్ణయించడం జరిగిందన్నారు. 2024-25 విద్యా సంవత్సరమునకు అడ్మిషన్లు ప్రారంభమైనాయని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వారి కరపత్రాలను, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీఎం సుభాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినుల సమస్యలు సత్వర పరిష్కారం

విశాలాంధ్ర-మంగళగిరి : పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లోని కోల్‌కతా నగరంలో ఆర్‌జీ కార్ ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలిపై జరిగిన దారుణ ఘటనకు నిరసనగా గురువారం ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో పీజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్కూల్ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. ఈ కార్య క్రమంలో ఆయా విభాగాల ఫ్యాకల్టీ మెంబర్స్, విద్యార్థులు పాల్గొని వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధర రావుకు వినతిపత్రాన్ని సమర్పించారు. విశ్వవిద్యాల యంలో విద్యార్థుల రక్షణ కోసం ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఎప్పటికప్పుడు వారి సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలుచేపట్టాలని కోరారు. అందుకు ఆయన స్పందించి విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.జయశ్రీని పరిశీలిం చమని కోరారు. విశ్వ విద్యాలయం లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ వద్ద నుంచి ప్రారంభ మైన న్యాయ విభాగపు విద్యార్థుల ర్యాలీ అన్ని విభాగాలు మీదుగా వర్సిటీ ప్రధాన గేటులోని ఆచార్య నాగార్జున విగ్రహం వద్ద కొద్దిసేపు నినాదాలు చేశారు. కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ఎల్.జయశ్రీ, డాక్టర్ ఎన్.సతీష్, డాక్టర్ పి.వెంకట్ రమణ, డాక్టర్ జీవైఎన్ కిషోర్ కుమార్, డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రధాన రహదారిపై జరిగిన ప్రమాదంలో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. బ్రాహ్మణపల్లికి చెందిన కోండూరు సీమోను(17) ద్విచక్ర వాహనంపై వెళ్తూ రెండు లారీల మధ్యలో ఇరుక్కుపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దాంతో ఆ బాలుని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంధ్యారాణి చెప్పారు.

తెనాలిలో చిరంజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తెనాలి : కళామ తల్లి ముద్దుబిడ్డ పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని మంచాల రామ కృష్ణ, జిడుగు తులసి ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి గవర్నమెంట్ హాస్పిటల్ తల్లిపిల్లల వార్డులో తల్లులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద భారీ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పొన్నం విజయ్‌కుమార్, దంతాక కిరణ్, వీరవల్లి మురళి, కన్నెగంటి మురళి, నన్నపనేని రాంబాబు, అభిమానులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు. అనంతరం చిరంజీవి అభిమానులు గవర్నమెంట్ హాస్పిటల్‌లో రక్తదానం చేశారు.

తుమ్మకోటలో దత్తాత్రేయపై దాడి

విశాలాంధ్ర-రెంటచింతల : తుమ్మకోటలో గురువారం తెల్లవారు జామున జరిగిన దాడిలో ఓ యువకుడు గాయపడ్డాడు. గ్రామస్థులు తెలిపిన ఘటన వివరాలిలా ఉన్నాయి. సుమారు ఏడాది క్రితం ఒకే వీధిలో నివసిస్తున్న ముక్కరాలు అయ్యప్పకు దత్తాత్రేయనాయకు ఓ మహిళ్య వ్యవహారంలో తగాద జరిగింది. ఆ ఘటన మనసులో ఉన్న అయ్యప్ప గురువారం రాత్రి ఇంట్లో ఒంటరిగా నిద్రి స్తున్న దత్తాత్రేయ నాయక్ ఇంటిపై పలువురు మిత్రులతో కలిసి కర్రలతో దాడి చేశారు. గాయాలు కావటంతో దత్తాత్రేయ నాయ వెంటనే నర్సరావుపేట ప్రవేట్ వైద్యశా లలో చేర్పించారు. మరో ఐదుగ్గురు కలిసి దాడి చేసినట్లు బాదితుడు ఫిర్యాదు చేశారు. ముందు జాగ్రత్త చర్యగా రెంటచింతల పోలీసులు తగిన బందోబస్తు తుమ్మకోటలో ఏర్పాటు చేశారు. కేసు పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వేదసీడ్స్‌లో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సినిమా రంగంలో, నిజ జీవి తంలో మెగాస్టార్ చిరంజీవి అలుపెరగని సూర్యుడని వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. స్థానిక అరండల్ పేటలోని వేద సీడ్స్ ప్రధాన కార్యాలయంలో సినీ హీరో, పద్మవిభూషణ్ డాక్టర్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్‌తో కలసి గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా మొదటిస్థానం దక్కించుకోవడం అంటే అంత సులువు కాదని, ఇందుకు కఠోర శ్రమ, గొప్ప క్రమ శిక్షణ, ఉన్నతమైన వ్యక్తిత్వం, సేవా గుణం ఉండాలని, ఇవన్నీ మెగాస్టార్ చిరంజీవిలో 100 శాతం ఉండబట్టే నేడు కోట్లాది మంది అభిమానుల్లో చోటు సంపాదించుకుని, తెలుగు వెండితెరపై సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. రక్తదానం, నేత్రదానం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి పేరును తీసుకువస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తోట రంగా రావు, గుడి సతీష్ కుమార్, తాయి శ్రీనివాస రావు, పసుపులేటి రమేష్ పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన బహుజన, ప్రజా సంఘాల నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బహుజన మహాసభ ఆధ్వర్యంలో ప్రజా సంఘ నాయకులు, యానాది సంఘం సభ్యులు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జీఆర్ భగత్ మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం ఉన్న అధికారి గుంటూరు కార్పొరేషన్ కమిషనర్‌గా రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలు ఉన్న ప్రాంతాల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన కమిషనర్ తప్పకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ రజక జనసేవ సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయ వాది పలుకూరి ప్రసాదరావు, ముస్లిం మహిళా నాయకురాలు షేక్ సల్మా, గుంటూరు యానాది సంఘం నాయకులు మానికల నరసయ్య తదితరులు ఉన్నారు.

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
ఓ.యస్ నెం. 138/2021

బిట్వీన్
బ్యాంక్ ఆఫ్ బరోడ రిప్రజెంటెడ్ బై ది మేనేజర్, వినుకొండ బ్రాంచి - వాది
ఎదిరి
గాజుల వెంకటరమణ మరి ఒకరు -ప్రతివాదులు
టు:
1వ ప్రతివాది - గాజుల వెంకటరమణ
తండ్రి కోటేశ్వరరావు, డోర్ నెం. 25-17-124, శ్రీనివాసరావు తోట, 60 అడుగుల రోడ్డు, గుంటూరు.
2వ ప్రతివాది - మిట్ట వెంకటనరసయ్య
తండ్రి చెన్నయ్య, డోర్ నెం.23-1069, విష్ణుకుండినగర్, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది అయిన బ్యాంక్ ఆఫ్ బరోడ, వినుకొండ బ్రాంచి నుండి మీరు లోన్ తీసుకొని మీరు బాకి చెల్లించనందున మీపై వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టునందు దావా దాఖలు చేసి మీకు దావా సమను జారి అగుటకు ఎన్నిసార్లు బత్తాలు కట్టినను మీరు దావా సమను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, పై కోర్టునందు వాయిదా ది.30-08-2024న అయి వున్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ లాయరు ద్వారాగాని ఉ.10-30 ని.లకు పై కోర్టునందు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపగలరు. అట్లు మీరు వాయిదాకు హాజరు కానిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా:- 30-08-2024

చాగంటి వీరాంజనేయ చౌదరి,
వాది తరపు న్యాయవాది, వినుకొండ.
సెల్ : 9848021892

దస్తావేజు పోయినది

గుంటూరు సిటి, వల్లూరివారితోట 6వ లైను, జివిఎస్ఆర్‌టి క్వార్టర్స్, క్వార్టర్ నెం.46 రు కాపురస్తులు లేటు **గేరా నాగేంద్ర రావు గారి భార్య గేరా జెస్సీ (సెల్: 98486 22376)** అను నేను నా భర్త గేరా నాగేంద్ర రావు గారి పేరిటకు **ది.03-02-2009న** గుంటూరు రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు **నెం. 627/2009 రు** ఒరిజినల్ ఒక కవరులో పెట్టుకుని **ది.12-08-2024న** నా ఇంటి వద్ద నుండి అరండల్‌పేట 9వ లైనుకు జిరాక్సు నిమిత్తం ఆటోలో వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ఇసుక స్టాక్ పాయింట్లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతి లోని లింగాయపాలెం, తాళ్లాయపాలెం ఇసుక స్టాక్ పాయింట్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ గురువారం పరిశీలించారు. శుక్రవారం నుంచి అనుమతి పొందిన వాహనాలకే ఇసుక స్టాక్ పాయింట్ల వద్దకు ప్రవేశం కల్పించడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు. తుళ్లూరు, తాడేపల్లి, గుంటూరు ఆర్డీవో కార్యాలయాల్లో అనుమతులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఇసుక రవాణా చేసేవారు అవసరమైన ధ్రువపత్రాలను తుళ్లూరు, తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బుకింగ్ కేంద్రాల వద్ద అందజేసి ఇసుక రవాణాకు అనుమతి పొందాలని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో డీపీఓ కె.శ్రీదేవి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గ్రామ సభలను విజయవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 23 నుంచి ప్రారంభించనున్న గ్రామ సభలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. గ్రామ సభల సంసిద్ధతపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు గురువారం జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన జరిగే గ్రామ సభలలో ఆయా మండల ప్రత్యేక అధికారులు గ్రామ సదస్సులో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామసభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగుతోందన్నారు. గ్రామ సభలకు అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులను, సామాజిక బాధ్యత వహించే ప్రతి ఒక్కరినీ కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే అభివృద్ధి పనుల గుర్తింపు- ప్రణాళికా ప్రక్రియను రూపొందించుకునేందుకు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. టాయిలెట్స్, పవర్, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ సదుపాయాలు, డ్రైనేజీ కాల్వలు, సీసీ రోడ్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణతో పాటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రి సదుపాయాలను కల్పించేలా చూడాల్సి ఉందన్నారు.

సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన కేసీపీ ప్లాంట్ జీఎం

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక కేసీపీ సిమెంట్స్ ఆవరణలో కేసీపీ కో-ఆపరేటివ్ వారు ఆధునీకరించి ఏర్పాటు చేసిన శ్రీ సాయి సూపర్ మార్కెట్‌ను ప్లాంట్ సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం వెంకటరమణ మాట్లాడుతూ కేసీపీ స్టోర్సు ఆధునీకరించి సూపర్ మార్కెట్‌గా మార్పు చేయడం సంతోషకరమన్నారు. నాణ్యమైన నరుకులను హోల్‌సేల్ ధరలకు అందజేయటం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని కేసీపీ ఉద్యోగులు, కార్మికులతో పాటు పట్టణవాసులు కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ డీజీఎం రామకోటేశ్వరరావు, హెచ్ఆర్ హెడ్ శ్రీనివాసరావు, వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వరరావు, ప్రసాద్, యూనియన్ నాయకులు బండ్ల మహేష్, శివయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కతా ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో గల కోల్‌కతాలో ట్రైనీ లేడీ డాక్టర్‌పై హత్యాచారము చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక చెరువు కట్ట సెంటర్‌లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్య నారాయణరాజు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కత్తాలో గల ఆర్‌జీ కార్ వైద్య కళాశాలలో విధులలో ఉన్న ట్రైనీ లేడీ డాక్టర్‌ను లైంగికంగా వేధించి అత్యాచారం చేసి హత్య చేయడం దారుణమని అన్నారు. ఈ సంఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇందుకు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. దేశంలో, రాష్ట్రాల్లో మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. నిందితులకు శిక్ష పడేంతవరకు ఉద్యమిస్తామని అన్నారు. అనంతరం ట్రైనీ లేడీ డాక్టర్‌పై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, పని ప్రదేశాలలో స్త్రీలకు రక్షణ కల్పించా లంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ భవన నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్.శేషరాజు, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సరికొండ తిమ్మరాజు, సీపీఐ మండల కార్యదర్శి రొద్దా అంజిరెడ్డి, మండల నాయకులు మోహనరావు, ముప్పూరి మధుసూదనరావు, ఆర్ఎంపీ డాక్టర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జీఎస్టీ కార్యాలయాన్ని గుంటూరుకు తరలించాలి

- సెంట్రల్ జీఎస్టీ రాష్ట్ర ఆడిట్ కమిషనర్‌కు విన్నవించిన సీబీఐసీ రాష్ట్ర పెన్షనర్ల సంఘం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం విశాఖపట్నంలో ఉన్న సీజీఎస్టీ ఆడిట్ కమీషనరేట్ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని గుంటూరుకు తరలించాలని ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సీబీఐసీ)శాఖకు చెందిన రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ సెంట్రల్ జీఎస్టీ రాష్ట్ర ఆడిట్ కమిషనర్ ఆనంద్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సెంట్రల్ జీఎస్టీ రాష్ట్ర ఆడిట్ కమీషనర్ పి.ఆనంద్ కుమార్‌ను గుంటూరు కాకానిరోడ్‌లోని జీఎస్టీ ఆడిట్ సర్కిల్ కార్యాలయంలో గురువారం పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు టి.వివేకానంద, గద్దె తిలక్‌లు మాట్లాడుతూ విశాఖపట్నం కేంద్రంగా ఉన్న సెంట్రల్ జీఎస్టీ చీఫ్ కమిషనర్ కార్యాలయం అమరావతికి, విశాఖ ఆడిట్ కమీషనరేట్ కార్యాలయం గుంటూరుకు తరలిపోవాలని పది సంవత్సరాల క్రితమే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. కానీ అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా ఎలాంటి మార్పు జరగలేదని, ఈ పదేళ్ల కాలంలో విశాఖలో ఎంతో మంది చీఫ్ కమీషనర్లు, ఆడిట్ కమీషనర్లు పని చేసినప్పటికి బోర్డ్ నోటిఫికేషన్ ప్రకారం కార్యాలయాలను తరలించాలనే ఆలోచన రాకపోవటం బాధాకరమన్నారు. గుంటూరు నుంచే కమీషనర్ రాష్ట్ర మంతా పాలన సాగించాలని, పెన్షనర్ల సంఘం చేసిన విజ్ఞప్తికి ఆడిట్ కమీషనర్ స్పందిస్తూ..ఈ విషయం ఒపై తమ శాఖ చీఫ్ కమీషనర్‌ను సంప్రదించి, సత్వర చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సంఘ నాయకులు టి.వివేకానంద గుమ్మడి సీతారామయ్య చౌదరి, పి.కోటేశ్వరరావు, సామ్రాజ్యం ఉన్నారు.

ఇండియన్ బ్యాంక్‌లో కస్టమర్ మీట్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు సాంబశివరావు పేటలోని ఇండియన్ బ్యాంక్‌లో కస్టమర్ మీట్ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ జి.పూర్ణచంద్రరావు మాట్లాడుతూ తమ బ్యాంక్ ఇప్పటికే గోల్డెన్ జూబ్లీ, డైమండ్ జూబ్లీ, ప్లాటినం జూబ్లీలను జరుపుకుందని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో 5846 శాఖల ద్వారా కస్టమర్ల దీర్ఘకాల, విశ్వసనీయ మద్ద తుతో రూ.12.20 లక్షల కోట్ల వ్యాపారానికి చేరుకుందని చెప్పారు. బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవంగా ఆగస్టు నెలలో కస్టమర్ మీట్‌ను నిర్వహిస్తామని వెల్లడిం చారు. రిలేషన్ మేనేజర్ల బృందం ద్వారా తమ కస్టమర్లతో నిరంతరం నిమగ్నమై ఉండటానికి బ్యాంక్ దేశమంతటా 100 ప్రధాన కేంద్రాలలో వనరుల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంక్ సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

ప్రజ్ఞ పాఠశాలలో 'ఇస్కాన్' చిత్రలేఖన పోటీలు



విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్థానిక నగరం పాలెం ప్రజ్ఞ విద్యాసంస్థలలో ఒకటి నుంచి పదవ తరగతి విద్యార్థులకు ఇస్కాన్(అంతర్జాతీయ కృష్ణ సమాజం) ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ నైతిక విద్య ప్రచార బాధ్యులు హరే కృష్ణ ప్రభు జి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతతో పాటు భక్తిభావాలు పెంపొందించేందుకు చిత్రలేఖనం, రాధాకృష్ణుల ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, సాంస్కృతిక కార్యక్ర మాలు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన విద్యా బోధనతోపాటు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కావలసిన అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఇస్కాన్ కమలకాంత దాస్, ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు దాసరి లక్ష్మి, పోకూరి లత, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం ప్రతిఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-రొంపిచర్ల : మొక్కలు నాటడం ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా నీటి యాజమాన్య సంస్థ డైరెక్టర్ గంగవరపు జోసఫ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భ ంగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 'ప్లాంట్ ఫర్ మదర్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగవరపు జోసఫ్ కుమార్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ప్లాంట్ ఫర్ మదర్' కార్యక్రమానికి పిలుపునిచ్చారని అన్నారు. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టటం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా పెంచాలని సూచించారు. దీని వలన భావితరాల వారికి వాతావరణ కాలుష్యం జరగకుండా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ నిర్మల, ఎండీఓ కె.మ్యాథ్యూబాబు, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోస్టుమాస్టర్‌ని నియమించండి

విశాలాంధ్ర-కారంపూడి: పట్టణ పోస్టుఆఫీసు నందు పోస్టు మాస్టర్‌ను నియమించాలని ఖాతాదారులు కోరు తున్నారు. పోస్టాఫీసులో గత 3 సంవ త్సరాలుగా పోస్టు మాస్టర్ సీటు ఖాళీగా ఉందని, కార్యాలయం పరిధిలో 17 బ్రాంచ్ పోస్టాఫీసులు ఉన్నాయి. పోస్టుమాస్టర్ లేకపోవడం వలన ఖాతాదారులకు మెరుగైన సేవలు లభించడంలేదని ఖాతాదారులు వాపోతున్నారు. పని ఒత్తిడి ఎక్కువ ఉండడం వల్ల ఉన్న తక్కువ సిబ్బందితో పోస్టాఫీ సును నడుపుతున్నారు. పోస్టు కార్యాలయ ఉన్నతాధికారులు స్పందించి పోస్టు మాస్టర్‌ను నియమించాలని ఖాతాదారులు కోరుతున్నారు.

అమ్మవారి హుండీ ఆదాయం రూ.16,91,790

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని అడిగొప్పల గ్రామ శివారు నిదానంపాడులో వేంచేసియున్న మహాశక్తి పీఠం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీనీలంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం హూండీ కానుకలు లెక్కించగా రూ.16,91,790ల ఆదాయం వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ పి.సైదమ్మబాయ్ తెలిపారు. ఆలయ ముఖ మండపంలో గురువారం భక్తులు 35 రోజులు పాటు అమ్మవారిని దర్శించుకుని హూండీల్లో సమర్పించిన కానుకలను హూండీల లెక్కింపు ప్రత్యేకాధికారి, కారంపూడి గ్రూపు దేవాలయాల కార్యనిర్వాహణాధికారి కృష్ణంరాజు, ఆలయ వంశపారంపర్య వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు నేతృత్వంలో లెక్కింపు నిర్వహించారు. సేవా సంస్థల మహిళా సభ్యులు పాల్గొని కానుకలను లెక్కింపు చేపట్టారు. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అడిగొప్పల శాఖ అధికారులు దేవస్థానం వద్ద జరుగుతున్న హూండీ లెక్కింపు వద్దకు విచ్చేసి నగదును లెక్కించుకుని వచ్చిన మొత్తాన్ని అమ్మవారి ఖాతాలో జమ చేసి రశీదును ఆలయ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ ప్రాంగణంలో కోతముక్క ఆడుతున్న నలుగురిని పొన్నూరు అర్బన్ సీఐ పి.భాస్కర్ సిబ్బందితో వెళ్లి వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.600లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి త్వరలో కోర్టుకు హాజరుపరుస్తామని మీడియాకు తెలిపారు. పొన్నూరు అర్బన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేస్తే చర్యలు తప్పవని మీడియా ముఖంగా ఆయన హెచ్చరించారు.

అనధికార లే అవుట్లపై కొరడా ఝుళిపిస్తాం

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలో ఉన్న అనధికార లే అవుట్లపై కొరడా ఝుళిపిస్తామని కమిషనర్ నాగేశ్వరరావు హెచ్చరించారు. వాటిపై ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దాచేపల్లి, నడికుడి, అలుగుమల్లె పాడు తదితర ప్రాంతాల్లో 17 చోట్ల కొంతమంది వ్యాపారులు దాదాపు 65 ఎకరాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా అనధికార లే అవుట్లు వేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా అందులో ప్లాట్లు కొనుగోలు చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. రిజిస్ట్రేషన్లు కూడా చేయబడవ న్నారు. భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరగదని స్పష్టం చేశారు. ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేమని చెప్పారు.

గ్రామ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

విశాలాంధ్ర-అమరావతి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పంచాయతీరాజ్ సంస్థలు ఇతర మౌలికమైన అంశాలపై జరిగే గ్రామ సభలలో ఆయా పంచాయతీ సచివాలయాల కార్యాలయాల వద్ద 23వ తేదీ ఉదయం 8 గంటలకే ప్రారంభం కానున్నదని స్థానిక ఎంపీడీఓ పావులూరి ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సభలో 21 సంవత్సరం నిండిన ప్రతి ఒక్కరూ పాల్గొని ఆయా గ్రామాల అభివృద్ధిపై గ్రామంలో ఏర్పాటు చేయవలసిన మౌలిక సదుపాయాలపై విద్యుత్తు లింకు, రోడ్లు, గ్యాస్ తదితర అంశాలపై తెలియజేయవచ్చు న్నారు. పంచాయతీరాజ్ చేపట్టే మౌలిక సదుపాయాలపై చర్చించనున్నట్లు తెలిపారు. వివిధ అంశాలతో జరిగే గ్రామ సభకు ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, ఉన్నత అధికారులు పాల్గొనాలని కోరారు.

అన్నదాన సత్రం నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్ళూరులో శివాలయ ప్రాంగణంలో అన్నదాన సత్రం నిర్మాణానికి శ్రీ శివ సాయి ట్రస్టు సభ్యులు గురువారం భూమిపూజ చేశారు. శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి దేవాలయం, శ్రీ సాయిబాబా ఆలయం, శ్రీ కోదండ రామాలయం సముదాయం ఒకే ప్రాంగణంలో ఉన్నాయని, ఆలయాల్లో జరిగే పూజల నిమిత్తం వచ్చే భక్తులకు అన్నప్రసాదం కొరకు వంటశాల, భోజనశాల, విశ్రాంతి కోసం సత్రం నిర్మిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల భారీ విరాళాలతో నిర్మాణం చేస్తున్నట్లు వారు తెలిపారు. విరాళాలు ఇవ్వదలచినవారు ట్రస్టు వారికి అందజేయవచ్చని తెలిపారు. విరాళాలు పంపదలచిన వారు శ్రీ శివ సాయి సేవా సమితి ట్రస్టు, 75 తాళ్ళూరు, అకౌంట్ నెంబర్ : 057611100 000539, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐఎఫ్ఎస్సీ. యూబీఐఎన్ 0805769, 75 తాళ్ళూరు బ్రాంచ్, లేదా ఫోన్‌పే నెంబర్ 9640622424 ఖాతాలకు పంపించి ఫోన్ చేసి తెలుపగలరని వారు వెల్లడించారు.

25న ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో ఈ నెల 25న ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుందని శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజర్ ఎ.కృష్ణ ప్రసాద్ తెలిపారు. బస్టాండ్ సెంటర్‌లోని శివాలయంలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ భారీ మెగా ఉచిత వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో గుండె, ఊపిరితిత్తులు, ఎముకలు, కీళ్లు, మెదడు, నరములు, కిడ్నీ, స్త్రీ ప్రసూతి వ్యాధులు, జ్వరాలు, అన్ని రకాల వ్యాధులను ఉచితంగా పరీక్షించి మందులను కూడా ఉచితంగానే అందజేస్తా న్నారు. అంతేకాకుండా శిబిరం వద్దనే బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు ఉచితంగానే చేస్తారని అన్నారు. హాస్పిటల్ సీఎండీ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందని మేనేజర్ కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కాబట్టి బ్రాహ్మణపల్లి, పరిసర గ్రామాల ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలకే ఇసుక సరఫరా

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఉచిత ఇసుక విధానం జులై 8వ తేది నుంచి జరుగుతున్నదని, జిల్లాలో ఐదు చోట్ల ఇసుక స్టాక్ పాయింట్లు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. తాడేపల్లి మండలం గుండిమెడ స్టాక్ పాయింట్ క్లోజ్ అయిందని, కొల్లిపర మండలంలోని కొల్లిపర, మున్నంగి స్టాక్ పాయింట్లలో ఇసుక నిల్వలు తరిగాయన్నారు. తుళ్ళూరు మండలం లోని తాళ్లాయపాలెం, లింగాయపాలెం స్టాక్ పాయింట్లలో 3 లక్షల టన్నుల ఇసుక నిల్వ ఉందని చెప్పారు. కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో ఉచిత ఇసుక విధానంపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌లతో కలసి గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక విధానం మొదలుపెట్టినప్పటి నుంచి చిన్న చిన్న కంప్లయింట్స్ వస్తున్నాయని, స్టాక్ పాయింట్ల వద్ద వెహికల్స్ బుకింగ్ చేయడం, అక్కడే లోడింగ్ చేయడం వల్ల వాహనాలు క్రమపద్ధతిలో రావడం లేదని, లోడింగ్ చేయడానికి వచ్చిన వాహనాలు ఎక్కువగా ఉండడం వల్ల శాండ్ కాస్ట్ ఆఫ్ ఆపరేషన్ తక్కువగా జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వినియోగదారుల ఇసుక బుకింగ్, రవాణా వ్యవస్థలను మరింత సులభతరం చేసేలా ప్రణాళి కలు సిద్ధం చేసేందుకు గాను తుళ్ళూరు మండలంలో రెండు స్టాక్ పాయింట్లను జిల్లా ఎస్పీ, సంయుక్త కలెక్టర్‌తో సందర్శించడం జరిగిందన్నారు. రేపటి నుంచి స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక బుకింగ్ చేయడం లేదని, తుళ్లూరు, తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయాల్లోనూ, గుంటూరు ఆర్డీఓ కార్యాలయంలో బుకింగ్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు.సెప్టెంబర్ 11వ తేది నుంచి ఆన్‌లైన్ విధానం రాబోతున్నందున ఇసుక సరఫరా వాహనాలకు జీపీఎస్ కూడా పెట్టమని కోరుతున్నామన్నారు. దీంతో పాటు అండర్ టేకింగ్ చేసుకొని వెహికల్‌ను రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతు దని, రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలు మాత్రమే ఇసుక సరఫరా చేయడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని, రిజిస్ట్రేషన్ లేని వాటికి అనుమతి లేదన్నారు. స్టాక్ యార్డులోకి వచ్చే వాహనాలకు ఎంట్రీ రిజిష్టర్, బయటకు వచ్చే వాహనాలకు అవుట్ వర్డ్ రిజిస్టర్ అమలు చేయాలన్నారు. లారీ యజమానులు రిజిస్ట్రేషన్ లేకుండా ఇసుకను తీసుకొని బయటకు వెళ్ళి బయట ఎక్కడైనా అమ్ముకున్నట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇసుక సరఫరాలో ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెం.1800 - 599 - 4599కు గాని, జిల్లా కలెక్టరేట్‌లోని 0863 - 2234301కు గాని ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు.

పల్నాడులో ఉచిత ఇసుక పాలసీ అమలు

- జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లాలో నూతన ఇసుక పాలసి ద్వారా ఉచితంగా ఇసుక అందచేస్తున్నామని, మాదిపాడు, కొండమోడు ప్రాంతంలో అవసరం మేర ఇసుక అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ పి.అరుణ బాబు అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాల యంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నూతన ఇసుక విధానంపై గురువారం కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఇసుక రవాణా చార్జీలు, ఎస్కవేషన్ చార్జీలు, జీఎస్టీ వంటివి మాత్రమే వినియో దారుడు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రోజుకు గరిష్ఠంగా ఒక్కరికి 20 టన్నులు వరకు అందించడం జరుగుతుందన్నారు. ఇసుక కావలిసిన వారు ముందుగా దగ్గరలోని సచివాలయంలో రిజిష్టర్ చేయించుకొని తగిన రశీదులు పొంది ఆ రశీదులను స్టాక్ పాయింట్ వద్ద చూపాలన్నారు. ముందస్తు రసీదు లేని వారని స్టాక్ పాయింట్‌లోనికి అనుమతిం చడం జరుగదని, బల్క్‌గా ఇసుక కావలసిన వారు తగిన అనుమతి పొందాలని తెలిపారు. పరిశీలనా అనంతరం ఆసరం మేర ఇసుక అందిం చించడం జరుగుతుందని, జిల్లా గృహ నిర్మాణానికి ఇసుక కొరత లేదాన్నారు. ఇసుక పూర్తిగా ఉచితం అని ప్రభుత్వా నికి ఆదాయం ఏమి ఉండద న్నారు. రవాణా యాజమా న్యాలు, అధికారులతో చర్చించి రవాణా స్లాబలను నిర్దేశించడం జరిగిందని, దానిని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇసుక రవాణాలో 3 స్టేజిలలో అధికారుల పర్యవేక్షణ ఉంటుందని, స్టాక్ పాయింట్ వద్ద రసీదుల పరిశీలన, ఇసుక లోడింగ్ పరిశీలన, రవాణా పరిశీలన ఉంటుం దన్నారు. ఇసుక పాలసికి సంబంధించి జిల్లాలో జాయింట్ కలక్టర్ నోడల్ అధికారిగా ప్రభుత్వం నిర్ణయించిదని, సెప్టెంబర్-2024 ,11వ తేదీ నుండి నూతన ఇసుక పాలసీ అందుబాటులోకి రానున్నదన్నారు. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ డిపోల వద్ద ఉద యం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే అనుమ తించడం జరుగు తుందని, తదుపరి అనుమతి లేదన్నారు. సాయంత్రం 6 తరువాత ఇసుక తరలి ంచే వారిపై అనుమతి లేని రవాణాగా పరిగణించి చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు. భూగర్భ శాఖ అధికారి నాగిని, డీటీసీ పరంధామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు మంజూరులో జాప్యం.... ఆందోళనలో విద్యార్థులు

విశాలాంధ్ర-శావల్యాపురం : ప్రభుత్వం విద్యార్థులకు మంజూరు చేసే ఉపకార వేతనాలు పొందేందుకు ఇన్‌కం, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు కోసం రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకొంటే నెలలు గడుస్తున్నా సర్టిఫికెట్లను మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని బొందిలిపాలెం గ్రామానికి చెందిన జాగర్లమూడి కల్పన ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ కోసం 20 రోజుల క్రితం మతుకుమల్లి సచివాలయంలో దరఖాస్తు చేసుకొంది. వీఆర్వో రూ.300 లంచం తీసుకొని దరఖాస్తును తహసీల్దార్ కార్యాలయంలో అందజేశానని, వారితో మాట్లాడుకొని పని చేయించుకోండని చెప్పాడు. అంతలో ఉన్నతా ధికారులు వీఆర్వోని విధుల నుండి తప్పించి మరో వీఆర్వోని నియమించారు. దాంతో దరకాస్తు దారులు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళి అధికారులను సంప్రదిస్తే ఈడబ్ల్యూఎస్ దరకాస్తు తమ వద్దకు రాలేదని, కొత్త వీఆర్వోకి చెప్పి వెంటనే చేపిస్తామన్నారు. వారం రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఎటువంటి ఆచూకీ లేకపోవడంతో ఉపకార వేతనాలు అందుతాయో, లేదోనని దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. ఇలా మండలంలోని ఎంతోమంది విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగే పరిస్థితి నెలకొంది. గతంలో ఇన్కం సర్టిఫికెట్‌కు దరఖాస్తుచేసుకోవాలంటే నోటరీతో పనిలేదు. కానీ ఇప్పుడు నోటరీ ఉంటేనే ఇన్కం సర్టిఫికెట్ ఇస్తామని అధికారులు చెబుతుం డడంతో దరకాస్తుదారులు వినుకొండకు వెళ్ళి నోటరీ చేయించాల్సి వస్తుంది. అంతేకాక ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో కొందరు రైతులు 1బి, అడంగల్ కోసం మీసేవాలకు వెళితే ఖాతాకు తహసీల్దార్ డిజిటల్ సిగ్నేచర్ లేదని, తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళి చేయించుకోవాలని చెప్పడంతో రైతులు కూడా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగలేక తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధి కారులు వెంటనే స్పందించి రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో ఎమ్మెల్యే కన్నా పూజలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణం గుంటూరు రోడ్‌లోని శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వీరబ్రహ్మేంద్ర స్వామికి, సనారీ విశ్వేశ్వర స్వామికి. మల్లిఖార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమ వంశ పారంపర్య ధర్మకర్త, ఆశ్రమాధిపతి చింతాడ లలితాంబ మతాజీ ఆశీర్వా దము తీసుకొన్నారు. వేద పాఠశాల విద్యార్థులు పూర్ణ కుంభతో కన్నా లక్ష్మీనారాయణను ఆశ్రమంలోకి స్వాగతం పలికారు. వేద ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రాన్ని, స్వామివారి చిత్రపటాన్ని గురువులు రత్నాచార్యులు కన్నాకు అందచేశారు. ఆశ్రమ నిర్వా హకులు ఆశ్రమం చరిత్రను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారా యణకు తెలియజేశారు.

వధూవరులకి తాండ్ర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనికుడు పీట్ల వెంకట సుబ్బారెడ్డి కుమారుడు విజయ్ గిరిధర్ రెడ్డి అంబికా నాగలక్ష్మి రెడ్డిల వివాహ రిసెప్షన్ వేడుకలలో మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాజీ సైనిక సభ్యులతో కలసి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, కార్యదర్శి సయ్యద్ అఖిల్,ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు,సీనియర్ మాజీ సైనికులు డి.వెంకటేశ్వర్లు,బక్కా రామకృష్ణా రెడ్డి, షేక్ కరిముల్లా, రుక్మధర రావు,రాంప్రసాద్ రెడ్డి,ఐవీ రెడ్డి పాల్గొన్నారు.